విలేకరులు కావలెను
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం : 9700370499
సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

విజయ సారథి
RNI / APTEL/2015/64956
తెలుగు దినపత్రిక

టీవీ రిపోర్టర్లు కావలెను
A.P VISION TV
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం : 9700370499
యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | గురువారం 13-02-2025 | సంపుటి : 11 సంచిక : 36 | పేజీలు : 8 వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

# రోజురోజుకూ సాంకేతికరంగం అభివృద్ధి

### టెక్నాలజీని వినియోగించుకొని ప్రగతిని సాధించాలి : ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు



అమరావతి,ఫిబ్రవరి12: రోజురోజుకూ సాంకేతికరంగం అభివృద్ధి చెందుతుందని, దానికనుగుణంగా ఆలోచనాలు చేసినప్పుడే ప్రగతి పథంలో నడవగలుగుతామని ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు అన్నారు. ప్రస్తుతం ప్రపంచాన్ని ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) శాసిస్తోందని తెలిపారు. రాబోయే రోజుల్లో డేటానే సంపద అవుతుందని ఆయన పేర్కొన్నారు. హెల్త్‌లో డేటా కింగ్‌గా కిమ్స్ చైర్మన్ బి. భాస్కర్ రావు తయారవుతారని ఆయన స్పష్టం చేశారు. బుధవారం గుంటూరులో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. 2000 ఏడాదిలో కిమ్స్ తొలి ఆసుపత్రిని తాను ప్రారంభించానని ఆయన గుర్తు చేసుకున్నారు. 25 ఏళ్లలో 5 వేల బెడ్స్‌తో ఐదు రాష్ట్రాలకు కిమ్స్ విస్తరించిందని చెప్పారు. క్రమశిక్షణతోనే ఉన్నత స్థాయికి ఎదిగారన్నారు. సంస్థ బాగుండాలంటే.. అందులో పని చేసే వాళ్లు భాగస్వాములు కావాలని ఆయన అభిప్రాయపడ్డారు. 1995లో తాను ఐటీ గురించి చెప్పానన్నారు. ఇప్పుడు ఏఐ గురించి చెబుతున్నానని పేర్కొన్నారు. భవిష్యత్తులో భారతీయులు అద్భుతాలు సృష్టించనున్నారని చంద్రబాబు తెలిపారు. జెనిటికల్ పరీక్షలు ద్వారా ఎటువంటి రోగాలు రాబోతున్నాయో కూడా భవిష్యత్తులో తెలియనుందన్నారు. అయితే హెల్త్ కాస్ట్ తగ్గాలని ఆయన పేర్కొన్నారు. ఆయుష్మాన్ భవలో భాగస్వాములమవుతామన్నారు. నేచురల్ ఫుడ్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నెంబర్‌వన్ చేస్తున్నామని చెప్పారు. దేశంలో ఉత్పత్తి అయ్యే గ్రీన్ ఎనర్జీలో 1/3 ఏపీలో చేయబోతున్నామన్నారు. ప్రతి ఒక్కరూ ఎలక్ట్రిక్ వెహికిల్స్ వాడే రోజు రావాలని ఆయన ఆకాంక్షించారు. ఇక వాట్సాప్‌లోనే అన్ని సర్టిఫికేట్స్ పొందవచ్చునని చెప్పారు. వివిధ రంగంలో స్కిల్ డెవలప్‌మెంట్ చేయడానికి ముం దుకొచ్చే వారికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన తెలిపారు. సమర్థవంతమైన నాయకుడు, సుస్థిరపాలన ఉంటే అభివృద్ధి ఉంటుందన్నారు. 2019లో తెలుగు దేశం పార్టీ గెలిచి ఉంటే ఇంత విధ్వంసం జరిగి ఉండేదా? అని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ప్రశ్నించారు. ప్రాధాన్యత తెలియని వ్యక్తులు పాలన చేస్తే.. ఎలా ఉంటుందో ఎయిమ్స్‌కి నీళ్లు ఇవ్వలేక పోవడమే అందుకు నిదర్శమని ఆయన పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో 300 పడకలతో స్పెషాలిటీ హాస్పటల్ ఏర్పాటు చేసే దిశగా తాము ఆలోచన చేస్తున్నామని చెప్పారు. పేదలకు అందుబాటులో మెరుగైన పాలన ఇచ్చేలా తాము ముందుకెళ్తున్నామని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. 15 శాతం ఆర్థిక వృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన వివరించారు. రాబోయే బడ్జెట్‌ను అందుకు అనుగుణంగా రూపకల్పన చేస్తున్నామని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.

# ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థల క్యూ

### లోకేశ్‌ను కలిసిన ఫార్చ్యూన్ కంపెనీ సిఫీ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్

### పెట్టుబడులు పెట్టేందుకు అంగీకారం

అమరావతి,ఫిబ్రవరి12: ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి పలు సంస్థలు క్యూకడుతున్నాయి. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఇప్పటికే పలు కంపెనీలు రాష్ట్రంలో ఏర్పాటు చేయడానికి సీఎం చంద్రబాబుతో ఒప్పందాలు చేసుకున్నాయి. అలాగే జగన్ ప్రభుత్వ హయాంలో ఏపీ నుంచి లూలు సంస్థ వెళ్లిపోయింది. ఆ సంస్థ సైతం మళ్లీ ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి అంగీకారం తెలిపింది. ఇవేగాకుండా టాటా సంస్థతోపాటు పలు ప్రముఖ ఐటీ కంపెనీలు కూడా ఏపీలో తమ సంస్థలను ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చాయి. అయితే తాజాగా ఏపీ మంత్రి నారా లోకేష్‌ను ఫార్చ్యూన్ 500 కంపెనీ సిఫీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ రాజు వేగేశ్న బుధవారం కలిశారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని మంత్రి లోకేష్ ఆహ్వానించారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టడానికి సిఫీ ఛైర్మెన్ రాజు వేగేశ్న సుముఖత వ్యక్తం చేశారు. విశాఖలో మెగా డేటా సెంటర్, కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ ఏర్పాటుపై నారా లోకేష్ చర్చించారు. ఏపీలో పెట్టుబడులకు ప్రస్తుత అవకాశాలను మంత్రి లోకేష్ వివరించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న సేవలపై వివరణ ఇచ్చారు. నూతనంగా తీసుకువచ్చిన ఐటీ పాలసీల గురించి లోకేష్ ప్రస్తావించారు.

# పరిరక్షణ యాత్రలో పవన్ కళ్యాణ్

### కేరళలో అగస్త్యమహర్షి ఆలయ సందర్శన



కొచ్చి,నవంబర్12: తిరుమల లడ్డూ వివాదంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు.. తిరుమల లడ్డూ వివాదం దురదృష్టకరం అని అన్నారు. ప్రస్తుతం సనాతన ధర్మ యాత్రలో ఉన్న పవన్ కళ్యాణ్ మీడియాతో మాట్లాడుతూ ఈమేరకు కీలక వ్యాఖ్యలు చేశారు. ఆలయాల నుంచి ఎవరూ డబ్బులు ఆశించకూడదని.. కానీ అలా జరగకపోవడం బాధాకరమని అన్నారు. ఘటనకు బాద్యులైన నిందితులు అరెస్టయ్యారని అన్నారు. తిరుమల కల్తీ నెయ్యి కేసులో ఇటీవల సీబీఐ నలుగురిని అరెస్ట్ చేసిన క్రమంలో పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.సనాతన ధర్మ యాత్రలో భాగంగా బుధవారం కేరళ, తమిళనాడులోని వివిధ పవిత్ర స్థలాలకు పవన్ కళ్యాణ్ తీర్థయాత్ర ప్రారంభించారు.ఈ సందర్భంగా తమిళనాడులోని పవిత్ర స్థలాలకు ఆధ్యాత్మిక యాత్రకు బయలుదేరారు. కొచ్చి అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న ఆయన తన ప్రయాణంలో శ్రీ అగస్త్య మహర్షి ఆలయాన్ని దర్శించుకొని.. ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత పవన్ కళ్యాణ్ కేరళ పర్యటనకు వెళ్లారు. సనాతనధర్మ పరిరక్షణలో భాగంగా కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లోని పలు ఆలయాలను పవన్ సందర్శించనున్నారు. దీనిలో భాగంగా బుధవారం ఆయన కేరళలోని కొచ్చి సమీపంలో ఉన్న అగస్త్య మహర్షి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. పవన్ కళ్యాణ్ వెంట ఆయన కుమారుడు అకీరానందన్, తితిదే బోర్డు సభ్యుడు ఆనంద్‌సాయి ఉన్నారు. బుధవారం సాయంత్రం తిరువనంతపురంలోని పరశురామ స్వామి ఆలయాన్ని పవన్ సందర్శించనున్నారు. మూడు రోజుల పర్యటనలో అనంత పద్మనాభస్వామి, మధుర మీనాక్షి, అగస్త్య జీవసమాధి, కుంభేశ్వర, స్వామిమలైయ్, తిరుత్తణి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాలకు పవన్ వెళ్లనున్నారు. మూడు రోజుల పాటు కేరళ, తమిళనాడులోని పలు పుణ్య క్షేత్రాలను పవన్ కళ్యాణ్ దర్శించుకోనున్నారు. పవన్ కళ్యాణ్ నడుము నొప్పి బాధపడుతుండడంతో రాష్ట్రం సచివాలయంలో మంత్రులు, ముఖ్య కార్యదర్శులతో సిఎం చంద్రబాబు నాయుడు నిర్వహించిన సమావేశానికి ఆయన రాలేదు. మంత్రి నాదెండ్ల మనోహర్ కలుగ జేసుకొని పవన్ రెండు వారాలుగా తీవ్రమైన నడుము నొప్పితో బాధపడుతున్నారని, అందుకే సమావేశానికి రాలేదని చెప్పారు. రెండు మూడు రోజుల్లో విధులకు హాజరవుతారని వివరణ ఇచ్చారు. వెంటనే చంద్రబాబు స్పందించారు. పవన్‌తో మాట్లాడేందుకు ప్రయత్నించానని, కానీ దొరకలేదని, ఇప్పుడెలా ఉన్నారని బాబు అడిగారు. కాస్త పర్వాలేదని మనోహర్ జవాబిచ్చారు.

# ఆర్మీపై వ్యాఖ్యలు.. రాహుల్ గాంధీకి లక్నో కోర్టు సమన్లు




న్యూఢిల్లీ: కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కి బిగ్ షాక్ తగిలింది. ఆర్మీపై అనుచిత వ్యాఖ్యలకు సంబంధించిన కేసులో లక్నో కోర్టు రాహుల్‌కు సమన్లు జారీ చేసింది. వచ్చే నెలలో కోర్టు ముందు హాజరు కావాలని ఆదేశించింది. 2022 డిసెంబర్‌లో భారత్ జోడో యాత్ర సందర్భంగా భారత సైన్యాన్ని అవమానించేలా రాహుల్ గాంధీ వ్యాఖ్యలు చేశారు. 'చైనా గురించి మీడియా నన్ను ఏమీ అడగదని నేను నా స్నేహితుడితో పందెం కాశాను. రెండు వేల చదరపు కిలోమీటర్ల భారత భూభాగాన్ని ఆక్రమించిన దేశం గురించి, మన సైనికులను చంపిన దేశం గురించి, అరుణాచల్ ప్రదేశ్‌లో మన సైనికులపై దాడులు చేస్తున్న దేశం గురించి ప్రెస్ నన్ను ప్రశ్నించదు. నేను చెప్పింది నిజమే. దేశం గమనిస్తోంది, వేరేలా ఆలోచించొద్దు' అంటూ వ్యాఖ్యానించారు. రాహుల్ చేసిన ఈ వ్యాఖ్యలు అప్పట్లో తీవ్ర వివాదాస్పదమయ్యాయి. భారత సైన్యం కూడా ఈ వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించింది. 2022 డిసెంబర్ 12న రాహుల్ వ్యాఖ్యలపై ఆర్మీ స్పష్టత నిచ్చింది. చైనా ఆర్మీ అరుణాచల్ ప్రదేశ్‌లోకి అక్రమంగా ప్రవేశించిందని తెలిపింది. ఇండియన్ ఆర్మీ దానిని బలంగా తిప్పికొట్టినట్లు పేర్కొంది.అయితే, రాహుల్ తన వ్యాఖ్యలతో భారత ఆర్మీని అవమానించారంటూ బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ (బీఆర్‌వో) మాజీ డైరెక్టర్ ఉదయ్ శంకర్ శ్రీవాస్తవ ఫిర్యాదు చేశారు. సరిహద్దులను కాపాడుతున్న ఆర్మీపై ఇలాంటి వ్యాఖ్యలు తగవని పేర్కొన్నారు. ఆయన వ్యాఖ్యలు భారత సైనిక దళాలను అవమానించేవిగా, అప్రతిష్టపాలు చేసేవిగా ఉన్నాయన్నారు. ఈ ఫిర్యాదు మేరకు లక్నో కోర్టు రాహుల్‌కు సమన్లు జారీ చేసింది. మార్చి 24వ తేదీన తమ ముందు హాజరు కావాలని లక్నో స్పెషల్ ఎంపీ- ఎమ్మెల్యే కోర్టు రాహుల్‌కు సమన్లు జారీ చేసింది.

# జగన్‌కు ప్రతిపక్ష హోదా కూడా ప్రజలు ఇవ్వలేదు

### బుద్ధితెచ్చుకొని ప్రజా సమస్యల పరిష్కారానికి సహాకరించాలి : మంత్రి కొల్లు రవీంద్ర

అమరావతి,ఫిబ్రవరి12: జగన్ కేవలం ఒక ఎమ్మెల్యే మాత్రమేనని, ప్రజలు కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వటానికి ఇష్టపడలేదనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. బుధవారం



మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజల నుంచి మంత్రి కొల్లు రవీంద్ర వినితులు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర, పల్లా శ్రీనివాస్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. వైఎస్ జగన్ అసెంబ్లీ సమావేశాలకు హాజరై ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తానని జగన్ అనడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. ఏపీలో బటన్ నొక్కే సీఎం పోయి అభివృద్ధి కాంక్షించే నాయకుడు ముఖ్యమంత్రిగా ఉన్నారని గుర్తుచేశారు.

# వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తమది ఒంటరి పోరాటమే

### బెంగాల్లో వరుసగా నాలుగోసారి విజయం సాధిస్తాం

### సిఎం మమతా బెనర్జీ ఆసక్తికర వ్యాఖ్యలు

కోల్‌కతా,నవంబర్12: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ ఒంటరి పోరాటంచేస్తుందని ఆ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ స్పష్టం చేశారు. పశ్చిమ బెంగాల్‌లో 2026 ఏప్రిల్-మే నెలల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో అధికార తృణమూల్ కాంగ్రెస్ ఒంటరిగానే పోటీ చేస్తుందని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పార్టీ శాసనసభాపక్ష సమావేశంలో ప్రకటించారు. పార్టీ అధికార పత్రిక జాగో బంగ్లా ఈ విషయం వెల్లడించింది. తమకు ఎవరి మద్దతు అవసరం లేదని కూడా స్పష్టంచేసింది. ఇండియా బ్లాక్‌లోని కాంగ్రెస్, తదితర పార్టీలతో పొత్తు లేకుండా టీఎంసీ ఒక్కటే మూడింట రెండు వంతుల మెజారిటీతో గెలిచి బెంగాల్‌లో వరుసగా నాలుగోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని మమత ధీమా ప్రకటించారు. దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీలు వేర్వేరుగా పోటీచేయడం వల్ల ఓట్లు చీలి భాజపా గెలవడంతో అందరికీ భయం పట్టుకున్నందునే తృణమూల్ ఇలాంటి అనవసర వ్యాఖ్యలు చేస్తోందని పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ పార్టీ వ్యాఖ్యానించింది. మరోవైపు దిల్లీలో ఉచితాలు పంచినా ఆప్ ఓడిపోయినట్లే బెంగాల్‌లో కూడా టీఎంసీ పరాజయం పాలవుతుందని రాష్ట్ర భాజపా నాయకులు హెచ్చరిస్తున్నారు. కాంగ్రెస్ వెన్నుపోటు వల్లే దిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఓడిపోయిందని, ప్రతిపక్ష ఇండియా కూటమిలో కొనసాగే హక్కు కాంగ్రెస్‌కు లేదని టీఎంసీ లోక్ సభ సభ్యుడు కీర్తి ఆజాద్ దిల్లీలో విమర్శించారు. కాంగ్రెస్ మునిగిపోతున్న పడవ అయినా అది మిత్రపక్షాలను వెన్నుపోటు పొడుస్తూనే ఉందని వ్యాఖ్యానించారు. భాజపా ఇతర పార్టీలతో కలసి రాష్టాల్లో అధికారంలోకి వచ్చిందనే వాస్తవాన్ని కాంగ్రెస్ గ్రహించడం లేదన్నారు.

# ఉచితాలపై సుప్రీంకోర్టు ఆగ్రహం

ఢిల్లీ: ఉచితాలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో వివిధ పార్టీలు ఉచితాలు ప్రకటించడాన్ని ధర్మాసనం తప్పుబట్టింది. పట్టణ ప్రాంతాల్లో నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించాలంటూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీం కోర్టులో జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ ధర్మాసనం విచారణ జరిపింది. ఉచిత రేషన్, ఉచితంగా నగదు అందుతున్నందున ప్రజలు పనిచేయడానికి ఇష్టపడడం లేదని వ్యాఖ్యానించింది. ఉచితాలతో ప్రజలు ఏ పని చేయకుండానే ఆహారం, డబ్బు సంపాదిస్తున్నారన్న ధర్మాసనం పేర్కొంది. ప్రజలకు సౌకర్యాలు అందించాలన్న ప్రభుత్వాల ఉద్దేశం మంచి విషయమే కానీ వారిని దేశ అభివృద్ధిలో భాగం చేయాలని తెలిపింది. పట్టణ పేదరిక నిర్మూలన మిషన్‌ను పూర్తి చేసే పనిలో కేంద్ర ప్రభుత్వం ఉందని, నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించడంతో పాటు పలు సమస్యలను పరిష్కరిస్తున్నామని అటార్నీ జనరల్ ఆర్ వెంకటమరణి ధర్మాసనానికి వివరించారు. ఈ నిర్మూలన మిషన్ ఎంతకాలం పని చేస్తుందని తెలిపాలని కేంద్ర ప్రభుత్వాన్ని ధర్మాసనం ప్రశ్నించింది. ఈ పిటిషన్‌ను మరో ఆరు వారాల తరువాత విచారిస్తామని వాయిదా వేసింది.

# సంపాదకీయం

గురువారం 13-02-2025

## ఏమౌతోంది... ఈ మనుషులకు...

ఈ భూమ్మీద అత్యంత క్రూరమైన జంతువుగా మారగలిగేది ఒక్క మనిషి మాత్రమే. రెండు కాళ్లతో పుట్టి నాలుగు కాళ్ల జంతువుగా మారేది మనిషి ఒపాతికేళ్ల కుర్రాడి నుంచి యాభై ఏళ్ల బామ్మదాకా అందరిలో విలనిజం వెర్రితలలు వేస్తోంది నేరాలకు కారణం ఏంటని.. దాని మూలాలను వెతుకుతూ వెళ్తే కనిపిస్తున్న అడ్రస్ 'ఇల్లు'. నానమ్మ కళ్లలో ఆనందం కోసం చెల్లెలి భర్తనే చంపేశారు. వయసుమళ్లిన తరువాత శాంతంగా, ప్రశాంతంగా ఉండాల్సిన నాయనమ్మే.. మనవళ్లకు పగను నూరిపోయడం వల్ల జరిగింది కాదా ఆ ఘోరం..! వంద మంది అమ్మాయిలను అనుభవించడమే లక్ష్యమట. ఆ టార్గెట్ మరిచిపోకుండా ఉండేందుకు ఏకంగా పచ్చబొట్టు పొడిపించుకున్నాడు ఛాతి మీద. హత్య చేయడానికి, అత్యాచారం చేయడానికి, కన్నవాళ్లనే చిదిమేయడానికి, కట్టుకున్నవాళ్లనే అంతమొందించడానికి.. వీటన్నింటికీ కారణాలున్నాయ్. మనిషి మృగంగా ఎప్పుడు, ఎందుకు మారతాడనడానికి కొన్ని లెక్కలున్నాయి. ఆస్తి ఇవ్వలేదని తాతను పొడిచాడు. ఒక్కసారి కాదు 73 సార్లు పొడుస్తూనే ఉన్నాడు కసిగా. తల్లి అని కూడా చూడకుండా అడ్డొచ్చిన ఆమెపైనా కత్తితో పొడిచేశాడు. మనిషిలో మానవత్వం మాయమవుతోందని చెప్పడానికి ఇదే అతిపెద్ద నిదర్శనం. అసలు.. మానవత్వం మానవత్వం అని గొంతుచించుకుంటూ అరుచుకుంటూ వెళ్తున్నాం గానీ.. కనీసం పశుత్వం అయినా మనిషిలో ఉందా అనేదే అనుమానం. భార్యను ముక్కలుముక్కలుగా నరికి, కుక్కర్‌లో ఉడికించి, ఎముకలు పొడి చేసి, చెరువులో పడేశాడట. మనసులో ఎంత పశుత్వం ఉంటే అంత పనిచేయగలడు. మానిప్యులేటర్స్ అనే పదాన్ని ఈమధ్య క్రైమ్‌లో కూడా వాడుతున్నారు. సైకాలజిస్టులు క్యాటగరైజ్ చేసిన సైకో మెంటాలిటీస్.. ఈ మానిప్యులేటర్స్. ఎలా ఉంటారంటే వీళ్లు. మాటలతోనే మత్తుజల్లుతుంటారు. ఎదుటివారిని నమ్మించగలిగినప్పుడే మోసం చేయొచ్చు. అత్యంత దారుణాలు జరిగేది కూడా నమ్మిన వాళ్ల దగ్గరే. ఇంజనీరింగ్ సెకండ్ ఇయర్ చదువుతున్న ఓ అమ్మాయిని.. తనపై నమ్మకం పెరిగేంతగా నటించాడు ఓ యువకుడు. ఇంట్లో ఫంక్షన్ ఉందని చెప్పి, ఆ అమ్మాయిని రప్పించాడు. ఇంట్లో ఫంక్షన్ జరగడం లేదని తెలిసినా సరే.. అక్కడే తన కాలేజ్‌లో చదువుతున్న మరో యువకుడిని చూసి ఏం కాదులే అని నమ్మిందా అభాగ్యురాలు. ఆ నమ్మకమే, అలా నమ్మడం వల్లే ఆ తరువాత నరకం చూసింది. పిలిచిన వ్యక్తి ప్లస్ ఆ తోటి విద్యార్థి.. ఇద్దరూ బయట కాపలాగా ఉంటే.. మూడో వ్యక్తి వచ్చి అత్యాచారం చేశాడు. పైగా ఆ అరుపులు బయటకు వినించకుండా సౌండ్ బాక్సులు పెట్టారట. ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం పరిటాలలో జరిగిందీ దారుణం. ఆడపిల్లల జీవితాలతో మస్తాన్ సాయి ఆడుకుంటూపోయాడని చెబుతున్నారు మానసిక వైద్యులు. ప్రభాకర్ అనే సైకోమెంటాలిటీ ఉన్నవాడిని ఈ మధ్యే చూశాం. వంద మంది అమ్మాయిలే టార్గెట్ అట. ఎంత మానిప్యులేటర్ కాకపోతే.. అంతమందిని లక్ష్యంగా పెట్టుకుంటాడు. మాటలు, మంచితనాన్ని అడ్డుపెట్టి ఎంతమంది అమ్మాయిలను నమ్మించి మోసం చేసి ఉంటాడు. మీర్‌పేటలో భార్యను కిరాతకంగా చంపిన గురుమూర్తినే చూడండి. ఆ చుట్టుపక్కల ఎవరిని అడిగినా సరే.. 'అరె.. అతను చాలా మంచివాడే, ఇలా ఎలా చేశాడు, అసలు అంత దారుణమైన పని చేస్తాడని ఊహించనే లేదు' అనే చెప్పారంతా. హీ ఈజ్ ఆల్సో ఏ వెరీ గుడ్ మానిప్యులేటర్. ఇదనే కాదు.. చిన్న పిల్లలపై, మైనర్లపై అఘాయిత్యాలు చేసేది అలా నమ్మించే వాళ్లే. అన్న కదా, అక్కా అని పిలిచాడు కదా, బాబాయ్, పెదనాన్న, తాతే కదా అని నమ్మకంతో వెళ్లినందుకు ఎంతమంది ఆడపిల్లలు బలైపోతున్నారో. ఆ పశుప్రవృత్తికి కారణం.. 'విషయం బయటకు తెలిస్తే తమ పరువే పోతుందని స్వయంగా తల్లిదండ్రులే భయపడడం'. కామాంధుల బలం కూడా అదే. బయటకు చెప్పుకోలేరు అనే అస్త్రాన్ని ప్రయోగించి.. అయినవాళ్లనే, వావివరసలు మరిచి ప్రవర్తిస్తుంటారు. కొన్ని గణాంకాలు కూడా ఉన్నాయ్. ఎన్సీఆర్బీ-2016 రిపోర్ట్ ప్రకారం మైనర్ బాలికలపై జరిగిన అత్యాచార కేసుల్లో.. 94 శాతం దోషులు ఆ కుటుంబానికి బాగా తెలిసిన వాళ్లు, దగ్గర వాళ్లే. ఆ దోషులలో 29 శాతం మంది ఇరుగుపొరుగు వాళ్లు, 27 శాతం పెళ్లి చేసుకుంటామని హామీ ఇచ్చిన వాళ్లు, 6 శాతం బంధువులు, మిగతా 30 శాతం ఆ కుటుంబానికి చాలా దగ్గరగా ఉండేవాళు. సో, ఒక్కోసారి నమ్మకమే ప్రమాదకరం. ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో ఇద్దరు పసిపిల్లలను కొట్టిన తీరు చూసి.. వైద్యం చేసిన డాక్టర్లే కన్నీళ్లు పెట్టుకున్నారు. అంతలా కొట్టడానికి మనసెలా వచ్చిందని. పిల్లల్ని అలా కొట్టడానికి కారణం ఏంటో తెలుసా. వివాహేతర సంబంధం. తన వ్యవహారానికి పిల్లలు అడ్డొస్తున్నారని ఫోన్ ఛార్జర్ వైర్‌తో కొడుతుంటే.. చర్మం చిరిగిపోయి, రక్తం బయటకు చిమ్మింది. అక్కడితో ఆగలేదు. ఆ గాయాలపై కారం పూశారట. 9 ఏళ్ల బాలుడు అనుభవించిన టార్చర్ వింటే ఎవరికైనా కన్నీళ్లొస్తాయ్. ఆ బాలుడి చెల్లెలు.. వయసు ఐదేళ్లుంటాయి.. ఆ చిన్నారిని కూడా వాతలు తేలేలా కొట్టాడు. ఆ అడ్డమైన సంబంధానికి పిల్లలు అడ్డొస్తున్నారన్న కోపంతో చేసిన దుర్మార్గం ఇది. జాతివైరాన్ని మరిచిన జంతువులు' అని ఒక్కోసారి కొన్ని వీడియోలు చూస్తుంటాం. లేడిపిల్ల దగ్గరకు వచ్చినా సరే పులి ఏమీ చేయకుండా దాన్ని నాకుతూ ఉంటుంది ఆప్యాయంగా. అలాంటిది కడుపున పుట్టిన వారినే దయా దాక్షిణ్యాలు లేకుండా ప్రవర్తిస్తున్న తల్లిదండ్రులున్నారు. 14 ఏళ్ల కొడుకుపై పిడిగుద్దులు కురిపించాడో తండ్రి. ఛాతిపై తట్టుకోలేనంత తీవ్రతతో పిడికిలి బిగించి మరీ బాదాడు. అంత దెబ్బ తగిలితే పిల్లాడు ఉంటాడా. అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. ఇంత దారుణంగా ప్రవర్తించడానికి కారణం.. తన కొడుకు రాత్రి 8 అయినా ఇంటికి రాకపోవడం. 'నాన్నా స్కూల్లో ఫేర్‌వెల్ పార్టీ జరిగింది.

# మావోలపై ముప్పేట దాడి....

హైదరాబాద్ ఫిబ్రవరి 12, వరుస ఎన్ కౌంటర్లు మావోయిస్టు పార్టీకి కోలుకోలేని ఎదురుదెబ్బ తగులుతోంది. మావోయిస్టులకు పట్టున్న ఛత్తీస్ ఘడ్ కేంద్రంగా మావోయిస్టుల ఏరివేత కొనసాగుతుంది. ఏరివేత లో భాగంగా ఎన్ కౌంటర్ లు నిత్యకృతయమయ్యాయి. ఒక ఎన్ కౌంటర్ మరువక ముందే మరో ఎన్ కౌంటర్ జరుగుతుంది. ఎన్ కౌంటర్ జరిగిన ప్రతిసారి పదుల సంఖ్యలో మావోయిస్టులు మృతి చెందుతున్నారు. నిన్న ఆదివారం ఛత్తీస్ ఘడ్, మహరాష్ట్ర సరిహద్దుల్లోని బీజాపూర్ జిల్లా నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో కాల్పుల మోత మోగింది. పోలీస్ బలగాలు, మావోయిస్టుల తూటాలకు 31 మంది మావోయిస్టులు మృతి చెందగా. మృతుల్లో 11 మంది మహిళలు, 20 మంది పురుషులు ఉన్నట్లు తెలిపారు. ఎదురు కాల్పుల్లో ఇద్దరు జవాన్లు మృతి చెందినట్లు బస్తర్ ఐజీ సుందర్ రాజ్ ప్రకటనలో తెలిపారు. పక్కా సంచారంతో పోలీస్ బలగాలు నేషనల్ పార్క్ అటవీ ప్రాంతానికి చేరుకున్నాయి. ఆదివారం తెల్లవారుజామున మావోయిస్టులకు, పోలీస్ బలగాలకు మధ్య ఎదురు కాల్పులు మొదలయ్యాయి. మావోయిస్టుల ఏరివేత లో భాగంగా ఆఖీఉ, ౠఈ తో పాటు కేంద్ర బలగాలు నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ క్రమంలో మావోయిస్టులు ఎదురు పడడంతో ఎదురు కాల్పులు చోటు చేసుకున్నట్టు బస్తర్ ఐజీ తెలిపారు. ఈ ఎన్ ఎన్ కౌంటర్ లో 31 మంది మావోయిస్టులు మృతి చెందారని, ఎన్ కౌంటర్ స్థలం నుండి ఊఐ 47, ౡఒఖీ, ఎఔూయా రైఫిల్, 303 ఆయుధాలతో పాటు మావోయిస్టులు తయారు చేసిన రాకెట్ లాంచర్, బిజిఎల్ లాంచర్ ఆయుధాలు, పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నట్లు బస్తర్ ఐజీ తెలిపారు. ఫిబ్రవరి 1వ తేదీన ఛత్తీస్ ఘఢ్ బీజాపూర్ జిల్లాలోని గంగలూరు అటవీ ప్రాంతంలో పోలీస్ బలగాలకు, మావోయిస్టులకు జరిగిన జరిగిన ఎదురు కాల్పుల్లో ఎనమిది మంది మావోయిస్టులు మృతి చెందారు.

మరో ఒకటి నిన్న ఫిబ్రవరి 9వ తేదీన ఛత్తీస్ ఘడ్ నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ భారీ సంఖ్యలో 31 మంది మావోయిస్టులు మృతి చెందారు.

జనవరి నెలలో ఆరు ఎన్ కౌంటర్లు..

- జనవరి 29 న జార్ఖండ్ రాష్ట్రంలోని చైబాసా, సోమావా పోలీస్ స్టేషన్ పరిధి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. ఘటన స్థలం నుండి ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ లు తెలిపారు.
- జనవరి 19 వ తేదీన ఒడిశా రాష్ట్ర సరిహద్దుల్లో పోలీస్ బలగాలకు, మావోయిస్టుల మధ్య మొదలైన ఎదురుకాల్పులు నాలుగు రోజుల పాటు కొనసాగాయి. ఈ ఎన్ ఎన్ కౌంటర్ లో 16 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఈ ఎన్ కౌంటర్ లో మావోయిస్టు పార్టీ కీలక నేతను కోల్పోయింది. కేంద్రకమిటీ సభ్యులు, ఒడిశా రాష్ట్ర కార్యదర్శి చలపతి మృతి చెందారు.
- జనవరి 16 వ తేదీన ఛత్తీస్ ఘడ్, తెలంగాణ సరిహద్దుల్లోని పూజారి కాంకేర్ అటవీ ప్రాంతంలో పోలీస్ లకు, మావోయిస్టులకు జరిగిన ఎదురుకాల్పుల్లో 12 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు పోలీస్ లు వెల్లడించారు. 16 వ తేదీన నుండి 17 వ తేది రెండు రోజుల పాటు జరిగిన ఎన్ కౌంటర్ లో మోస్ట్ వాంటెడ్ గా ఉన్న తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి దామోదర్ తప్పించుకున్నారు. ఈ ఎన్ ఎన్ కౌంటర్ రెండు రోజులకు మావోయిస్టు పార్టీ లేఖ విడుదల చేసింది. పూజారి కంకేర్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో 18 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు లేఖ లో పేర్కొన్నారు.
- జనవరి 12 వ తేదీన ఆదివారం ఉదయం బీజాపూర్ జిల్లా నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో భద్రత దళాలకు, మావోయిస్టులకు జరిగిన ఎదురుకాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఇందులో ఇద్దరు మహిళలు ఉన్నట్లు పోలీస్ తెలిపారు. ఘటన స్థలం నుండి భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ లు వెల్లడించారు.
- జనవరి 5 వ తేదీన నారాయణపూర్, దంతెవాడ జిల్లా సరిహద్దు అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఈ ఘటన లో ఒక జవాన్ మృతి చెందినట్లు పోలీస్ లు ప్రకటించారు.

2025 కొత్త సంవత్సరం ప్రారంభమైన మూడు రోజులకే 3 వ తేదీన ఒడిశా సరిహద్దుల్లో బలగాలకు, మావోల కు జరిగిన ఎన్ కౌంటర్ లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందినట్లు గారియాబాద్ పోలీస్ లు వెల్లడించారు. వరుస ఎన్ కౌంటర్లతో మావోయిస్టుల ఏరివేత..మావోయిస్టులు లేకుండా చేయడమే లక్ష్యంగా కేంద్ర బలగాలు, ఆయా రాష్ట్ర పోలీసులు, మావోయిస్టుల ఏరివేతకు ఏర్పాటు చేసిన బలగాలు సెర్చ్ ఆపరేషన్ ను కొనసాగిస్తున్నాయి. ప్రధానంగా ఛత్తీస్ ఘడ్ అటవీ ప్రాంతాన్ని పోలీస్ బలగాలు దండకారణ్యాన్ని జల్లెడ పడుతున్నాయి. దీంతో మావోయిస్టు దళాలు ఎదురు పడడం లేదా పక్క సమాచారంతో బలగాలు మావోయిస్టులను మట్టుపెడుతున్నారు. ఈ సంవత్సరం 2025 జనవరి 3 తేదీన నుండి మొదలైన ఎన్ కౌంటర్లు వరుసగా కొనసాగుతున్నాయి.

# టాలీవుడ్ పై పైరసి భూతం

హైదరాబాద్ ఫిబ్రవరి 12, టాలీవుడ్ ను పైరసీ భూతం వెంటాడుతోంది. ఏ సినిమా అయినా...థియేటర్లలో విడుదలైన గంటల వ్యవధిలో ఆన్ లైన్ లో దర్శనం ఇస్తుంది. పవన్ కల్యాణ్ అత్తారింటిది దారేది చిత్రం నుంచి తాజాగా విడుదలైన తండేల్ వరకు ఎన్నో చిత్రాలు పైరసీ బారిన పడినవే. వందల కోట్లు పెట్టుబడిగా పెట్టి వందల వంది టెక్నీషియన్లతో నెలల పాటు తీసిన చిత్ర బృందం కష్టాన్ని గంటల వ్యవధిలో బూడిదపాలు చేస్తున్నారు. పైరసీ వెబ్ సైట్స్, ఫ్యాన్స్ వార్...ఇలా కారణాలు ఏమైనా చివరికి నష్టపోయేది సినిమా నిర్మాతలే. పైరసీ భూతాన్ని అరికట్టేందుకు కఠిన చట్టాలు ఉన్నా...ఎంత వరకూ ఆచరణలో ఉన్నాయన్నదే పెద్ద ప్రశ్న. ఎంత మంది నిందితులను చట్టం ముందు నిలబెట్టారనే ప్రశ్నలు తలెత్తు?తున్నాయి. టెక్నాలజీ సాయంతో రెచ్చిపోతున్న పైరసీ కేటుగాళ్లకు అడ్డుకట్ట వేయలేమా? అనే సందేహాలు మరోసారి చర్చనీయాంశం అవుతున్నాయిహీరో నాగచైతన్య, హీరోయిన్ సాయిపల్లవి నటించిన రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ 'తండేల్' సినిమాను పైరసీ భూతం వెంటాడుతోంది. ఈ సినిమా విడుదలైన రెండు రోజుల్లోనే ఏపీఎస్ఆర్టీసీ బస్సులో ప్రదర్శించడం తీవ్ర చర్చనీయాంశమైంది. చిత్ర నిర్మాత బన్నివాసు స్పందిస్తూ... ఈ ఘటనకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ ఛైర్మన్‌ను విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ ఘటనపై ఏపీఎస్ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు విచారణకు ఆదేశించారు. ఏపీఎస్ఆర్టీసీ బస్సులో తండేల్ సినిమ పైరసీ ప్రింట్ ప్రదర్శించడం దారుణమని నిర్మాత బన్నీవాసు ఆవేదన చెందారు. చిత్ర విజయానికి పైరసీ ఆటంకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు తెలిసి, మరికొందరు తెలియక ఇలాంటి తప్పులు చేస్తున్నారన్నారు. వాట్సప్, టెలిగ్రామ్ గ్రూప్స్‌లో పైరసీ లింక్స్‌ను ఫార్వర్డ్ చేస్తున్నారని అన్నారు. పైరసీ చేస్తున్న వారిని, దాన్ని ప్రోత్సహిస్తున్న వారిని గుర్తించి కేసులు పెడుతున్నామని, వాళ్లంతా జైలుకు వెళ్లే అవకాశముందని నిర్మాత బన్నీ వాసు




హెచ్చరించారు. ఫిల్మ్ ఛాంబర్ చర్యలతో కొన్ని ఏళ్లుగా సినిమా పైరసీ జరగడం లేదని, ఇటీవల కాలంలో మళ్లీ ఈ రాక్షసి విరుచుకుపడుతోందని నిర్మాత బన్నీ వాసు ఆవేదన వ్యక్తం చేశారు. గేమ్‌ఛేంజర్ సినిమా కూడా ఆన్‌లైన్‌లో విడుదల చేశారన్నారు. చాలా ప్రయత్నాలు చేసి ఆన్ లైన్ లింక్‌లు తొలగించినట్లుగా చెప్పారు. పైరసీపై పోరాటం చేసేందుకు ఫిల్మ్ ఛాంబర్‌లో ప్రత్యేకమైన సెల్ ఏర్పాటు చేశామన్నారు. వాళ్లు పగలూ రాత్రి పైరసీపై నియంత్రణకు పని చేస్తుంటారన్నారు. హీరో రామ్ చరణ్ నటించిన 'గేమ్ ఛేంజర్' సినిమాను ఏపీలోని కొన్ని కేబుల్ టీవీ ఛానెల్స్‌లో పైరసీగా ప్రసారం చేశారు. సినిమా నిర్మాతలకు తీవ్ర నష్టం కలిగేలా లోకల్ టీవీ ఛానెల్స్‌లో హెచ్‌డీ ప్రింట్‌ను ప్రసారం చేశారు. ఈ సినిమా పైరసీ కాపీ ప్రసారం చేసిన కేబుల్ ఆపరేటర్లను పోలీసులు అరెస్ట్ చేశారు. సినిమా వెనక కొన్ని వేల మంది శ్రమ దాగి ఉంటుందని నిర్మాతలు ఆవేదన చెందుతున్నారు. ఇటీవల కాలంలో సోషల్ మీడియా విచ్చలవిడితనంలో ఫ్యాన్స్ వార్ పేరిట ఇష్టారీతిన ప్రవర్తిస్తున్నారు. ఎవరో ఒక హీరో పేరు, ఫోటోతో సోషల్ మీడియా ఖాతా తెరిచి నిత్యం వివాదాస్పదత వ్యాఖ్యలు, వీడియోలు పోస్టు చేస్తున్నారు. దీంతో పాటు కొత్త సినిమాలు విడుదల సమయంలో సినిమాల్లోని కీలక అంశాల వీడియోలు సోషల్ మీడియాలో పెడుతున్నారు. ఫ్యాన్స్ వార్ పేరిట పైరసీ కాపీలను ప్రోత్సహిస్తు?న్నారు. థియేటర్లలోనే నేరుగా సెల్ ఫోన్లలో వీడియోలు రికార్డు చేస్తూ సోషల్ మీడియా ఖాతాల్లో పోస్టు చేస్తున్నారు. ఫ్యాన్ వార్ లో హెచ్డీ ప్రింట్ లు సోషల్ మీడియాలో లీక్ చేస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతున్న సందర్భాలు ఉన్నాయి. పైరసీ కారణంగా ప్రతి ఏడాది వినోద రంగానికి రూ.20 వేల కోట్లకు పైగా నష్టం వాటిల్లుతోందని 2023లో ఓ నివేదిక తెలిపింది. సినిమా నిర్మాణానికి పడిన కష్టం పైరసీ వల్ల వృథాగా పోతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పైరసీని అడ్డుకోవడానికి కేంద్ర ప్రసార, సమాచార మంత్రిత్వ శాఖలో నోడల్ ఆఫీసర్స్‌ను నియమించారు. అలాగే ఇటీవల సినిమాటోగ్రఫీ చట్టం 1952లో సవరణలు చేసి, కొత్త బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలిపింది. ఈ బిల్లులో పైరసీని అరకట్టడం అనేది ఓ ప్రధానాంశం. ముంబయిలోని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ కార్యాలయంలో, ప్రాంతీయ కార్యాలయాల్లో పైరసీ, డిజిటల్ పైరసీల ఫిర్యాదులను స్వీకరిస్తారు. డిజిటల్ ప్లాట్‌ఫామ్స్‌లో ఉన్న పైరసీ కంటెంట్‌పై నోడల్ అధికారులకు ఫిర్యాదు చేస్తే 48 గంటల్లో ఆ కంటెంట్‌ను డిజిటల్ ప్లాట్‌ఫామ్స్ నుంచి తొలగించేలా సీబీఎఫ్సీ అధికారులు చర్యలు చేపడతారు. సినిమాలను అనధికారికంగా రికార్డ్ చేయడం, అనుమతి లేకుండా బహిరంగంగా ప్రదర్శించడం, ఆన్‌లైన్‌లో, సామాజిక మాధ్యమాల్లో షేర్ చేయడం తీవ్రమైన నేరంగా సినిమాటోగ్రఫీ చట్టం ప్రకారం పరిగణిస్తారు. ఈ నిబంధనలను అతిక్రమించిన వారికి మూడు నెలల నుంచి మూడేండ్ల పాటు జైలు శిక్ష విధించే అవకాశం ఉంటుంది. దీంతో పాటు సినిమా నిర్మాణ వ్యయంలో 5 శాతాన్ని నిందితులు జరిమానాగా కట్టాల్సి ఉంటుంది. సినిమాకు సంబంధించిన కొద్ది భాగాన్ని కూడా పైరసీ చేయడం శిక్షార్హమే. అయితే కేంద్ర ప్రభుత్వం పాటు రాష్ట్ర ప్రభుత్వాలు పైరసీపై కఠిన చర్యలు తీసుకోవాలని టాలీవుడ్ వర్గాలు కోరుతున్నాయి. పైరసీపై చట్టాలను మరింత కఠినం చేసి బాధ్యులకు త్వరగా శిక్షలు పడేలా చేస్తే...భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు తగ్గుతాయని అభిప్రాయపడుతున్నారు.

# గ్రేటర్ లో బీజేపీ, బీఆర్ఎస్ ములాఖత్

హైదరాబాద్, ఫిబ్రవరి 12, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పాలకమండలి పదవికాలం నాలుగేళు పూర్తయింది. దీంతో మేయర్, డిప్యూటీ మేయర్ మీద అవిశ్వాస తీర్మానం తెరమీదకు వచ్చింది. దీంతో జీహెచ్ఎంసీ రాజకీయాలు వేడెక్కాయి. ఒకవైపు స్టాండింగ్ కమిటీ ఎన్నికలు, మరోవైపు అవిశ్వాస తీర్మానం వ్యవహారంతో రాజకీయపార్టీల వ్యవహారం కొత్త చర్చకు దారితీసింది. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి విజయ సాధించి ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలతలపై అవిశ్వాసం పెట్టేందుకు బీఆర్ఎస్, బీజేపీ ప్లాన్ చేస్తున్నాయి. ఈ క్రమంలోనే ఆ రెండు పార్టీలు తమ కార్పొరేటర్లకు దిశా నిర్దేశం చేస్తు?న్నాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో ఇటీవల కార్పొరేటర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అవిశ్వాసంపై ఎలా ముందుకు వెళ్లాలనే అంశంపై చర్చించారు. మరోవైపు బుధవారం నగర కార్పొరేట్లతో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ సమావేశం కానున్నారు. స్టాడింగ్ కమిటీలో పోటీ, మేయర్, డిప్యూటీ మేయర్ పై అవిశ్వాసం పై బీఆర్ఎస్ కార్పొరేటర్లతో తలసాని చర్చించనున్నట్లు తెలుస్తోంది. కాగా మేయర్, డిప్యూటీ మేయర్ పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడుతామని తలసాని గతంలోనే ప్రకటించారు. ఈ నేపథ్యంలో అవిశ్వాసంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇక బీజేపీ కార్పొరేటర్లతో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి సమావేశమయ్యారు. స్టాండింగ్ కమిటీలో పోటీ చేసే అంశంతో పాటు అవిశ్వాసంపై చర్చించారు. అయితే బీఆర్ఎస్ అవిశ్వాసం పెడితే తాము తీర్మానం పెట్టి తీరుతామని బీజేపీ కార్పొరేటర్లు అంటున్నారు. దీంతో ఈ రెండు పార్టీలు అవిశ్వాసం విషయంలో చేతులు కలిపే అవకాశం లేకపోలేదన్న చర్చ సాగుతోంది. మరోవైపు ఆవిశ్వాసాన్ని ఎదుర్కొడానికి కాంగ్రెస్ సిద్ధమవుతోంది. గురువారం రోజు నగర్ ఇన్‌చార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో కార్పొరేటర్లు సమావేశమై అవిశ్వాసాన్ని ఎదుర్కోనే అంశాన్ని చర్చించనున్నారు. ఇదిలా ఉంటే, స్టాండింగ్ కమిటీ ఎన్నికకు నలుగురు కార్పొరేటర్లు నామినేషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్ నుంచి ఇద్దరు, బీఆర్ఎస్ నుంచి ఇద్దరు కార్పొరేటర్లు నామినేషన్ వేశారు. బీఆర్ఎస్ నుంచి కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, అడ్డగుట్ట కార్పొరేటర్ ప్రసన్న లక్ష్మి నామినేషన్ దాఖలు చేయగా, కాంగ్రెస్ నుంచి హిమాయత్ నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి గౌడ్, రామచంద్రాపురం కాంగ్రెస్ కార్పొరేటర్ పుష్ప నామినేషన్లు దాఖలు చేశారు. జీహెచ్ఎంసీ రిటర్నింగ్ అధికారికి కార్పొరేటర్లు తమ నామినేషన్ పత్రాలను అందించారు. నామినేషన్ల స్వీకరణ కొనసాగనుంది. నాలుగేళ్లుగా తమకు స్టాండింగ్ కమిటీలో చోటు లేదని.. ఈసారి తప్పకుండా గెలుస్తామని కాంగ్రెస్ కార్పొరేటర్లు ధీమా వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు బీజేపీ కార్పొరేటర్లు కూడా స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాలున్నాయని తెలుస్తోంది. అయితే, పార్టీలకు అతీతంగా బీజేపీ కార్పొరేటర్లు కూడా మాకు ఓటేస్తారని బీఆర్ఎస్ కార్పొరేటర్లు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# ఢిల్లీ కాంగ్రెస్ కు ఏమైంది...

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12,)ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగిరింది. 12 ఏళ్లుగా ఢిల్లీని పాలించిన ఆప్.. ప్రతిపక్ష పాత్రకు పరిమితమైంది. ఎటొచ్చి ఈ ఎన్నికలు మరోసారి కాంగ్రెస్‌కు తీవ్ర నిరాశను మిగిల్చాయి. ఢిల్లీ ఎన్నికల్లో ప్రధాన పోటీ ఆప్, బీజేపీ మధ్యే ఉంటుందని మొదటి నుంచి అంతా భావించారు. అయితే ఒకప్పుడు ఢిల్లీ ఎన్నికల్లో వరుస విజయాలు సాధించిన కాంగ్రెస్.. ఈసారి ఏమైనా ఊహించని ఫలితాలు సాధిస్తుందేమో అని ఆ పార్టీ నేతలు, శ్రేణులు ఆశపడ్డాయి. కానీ అలా ఆశించిన వారికి మరోసారి నిరాశ తప్పలేదు. పూర్వ వైభవాన్ని చాటుకునే పరిస్థితులు లేకున్నా, కనీస 10 స్థానాలనైనా గెలుచుకునేలా చివరి దశ ప్రచారాన్ని ముమ్మరం చేసింది. పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ, మల్లికార్జున ఖర్గేలు విస్తృత ప్రచారం నిర్వహించారు. కానీ గతంతో పోల్చితే కొద్దిగా ఓట్ల శాతం పెరగడం మినహా ఆ పార్టీకి సంతృప్తినిచ్చిన అంశం ఇంకొకటి లేదనే చెప్పాలి. 1998 నుంచి 2013 వరకు వరుసగా 15 ఏళ్లపాటు ఢిల్లీని కాంగ్రెస్ పాలించింది. అందుకే ప్రస్తుత ఎన్నికల్లో కనీస ఖాతా తెరవాలని గట్టి పట్టుదలగా వ్యవహరించింది. 2008లో 48శాతం ఓట్లతో 43 సీట్లు సాధించుకున్న కాంగ్రెస్ పార్టీ 2013లో 24.70 శాతం సీట్లతో 7 సీట్లకు పరిమితమైంది. తర్వాత 2015 ఎన్నికల్లో 9.7 శాతం, 2020లో 4.3 శాతం ఓట్లు రాగా ఒక్క సీటును గెలవలేదు. అయితే మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో ఢిల్లీలో కాంగ్రెస్‌కు 18శాతం ఓట్లు వచ్చాయి. ఈసారి దాన్ని కాస్త పెంచుకున్నా 5 నుంచి 10 స్థానాలు గెలువచ్చని లెక్కలు వేసుకుంది. అయితే ఆప్‌తో పొత్తు లేకపోవడం, ప్రధాన పోటీ మొత్తంగా బీజేపీ, ఆప్‌ల మధ్యే కొనసాగుతుండటంతో కాంగ్రెస్‌ను పట్టించుకునే వారే కరువయ్యారు.

# స్త్రీల అభ్యున్నతికి కృషిచేసిన మహనీయురాలు సరోజిని నాయుడు



**-నేడు సరోజిని నాయుడు జయంతి**
**-మహిళలందరికీ జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు**

జాతీయ మహిళా దినోత్సవాన్ని ఫిబ్రవరి 13, దేశ వ్యాప్తంగా నిర్వహిస్తారు. స్త్రీల అభ్యున్నతికి కృషిచేసిన సరోజిని నాయుడు జయంతిని జాతీయ మహిళా దినోత్సవంగా పాటిస్తున్నారుప్రముఖ స్వతంత్ర సమరయోధురాలు, భారతదేశ తొలి మహిళా గవర్నర్ సరోజినినాయుడు ఫిబ్రవరి 13, 1879న హైదరాబాద్ లో జన్మించారు. ఈ సంవత్సరం సరోజినినాయుడు 146వ జయంతి.హైదరాబాద్ లోని బెంగాలీ బ్రాహ్మణ కుంటుంబంలో ఫిబ్రవరి 13, 1897న ఆమె జన్మించారు. తల్లిదండ్రులు అఘోరనాథ చటోపాధ్యాయ, వరద సుందరీ దేవి. శాస్త్రవేత్త,తత్వవేత్త అయిన అఘోరనాథ చటోపాధ్యాయ హైదరాబాద్‌లో నిజాం కాలేజీని స్థాపించి, ప్రిన్స్‌పాల్‌గా చాలా కాలం పనిచేశారు. తల్లి వరద సుందరీ దేవి కవయిత్రి.స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న మహిళల కీర్తిప్రతిష్టలను ఇనుమడింపచేసిన వారిలో సరోజినీనాయుడు ప్రముఖ రాలు. కవిత్వంతో మాధుర్యన్ని కురిపించి నైటింగేల్ ఆఫ్ ఇండియా (భారత కోకిల) గా ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచారు.ఆమె భారత జాతీయవాద ఉద్యమంలో భాగమైంది. మహాత్మా గాంధీ ఆయన స్వరాజ్య భావనకు అనుచరురాలిగా మారింది. 1930 ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నందుకు గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ మరియు మదన్ మోహన్ మాలవ్య వంటి ఇతర కాంగ్రెస్ నాయకులతో పాటు ఆమెను అరెస్టు చేశారు. శాసనోల్లంఘన ఉద్యమం మరియు క్విట్ ఇండియా ఉద్యమానికి నాయకత్వం వహించిన ప్రధాన వ్యక్తులలో సరోజిని ఒకరు. ఆ సమయంలో బ్రిటిష్ అధికారులచే ఆమె పదే పదే అరెస్టులను ఎదుర్కొంది మరియు 21 నెలలకు పైగా (1 సంవత్సరం 9 నెలలు) జైలులో గడిపింది. ఆమె 1925లో భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియమితులయ్యారు మరియు తరువాత 1947లో యునైటెడ్ ప్రావిన్సెస్ గవర్నర్ అయ్యారు, భారతదేశంలో గవర్నర్ పదవిని నిర్వహించిన మొదటి మహిళగా నిలిచారు.ఆమె అనిబెసెంట్ తర్వాత జాతీయ కాంగ్రెస్ పార్టీకి రెండవ మహిళా అధ్యక్షురాలిగా 1925లో ఎన్నికయ్యారు. ఆమె 1928లో దేశంలో ప్లేగ్ వ్యాధి ప్రబలిన కాలంలో చేసిన పనులకు గుర్తింపుగా బ్రిటిష్ ప్రభుత్వం ఖైసేర్ ఏ హింద్ బిరుదును అందించింది.ఆమె 1947 నుండి 1949 వరకు ఆగ్రా మరియు ఔద్ సమైక్య ప్రావిన్సుకు తొలి గవర్నరుగా నియమించబడి, దేశంలో తొలి మహిళాగవర్నర్ గా చరిత్రకెక్కారు.తనే దేశం, దేశమే తనుగా భావించి దేశ సేవ చేసిన అభేద భావాల మూర్తి రాజకీయ, సాంఘిక, సాంస్కృతిక, సాహిత్య రంగాలలో రకరకాలుగా సేవలు చేసి మానవ సేవ చేయదలుచుకున్న వారికి మార్గాలనేకం అని నిరూపించిన మహితాన్వితురాలు. జీవితమంతా మానవ సేవకు, దేశసేవకూ అంకితము చేసి తన డబ్బై వ యేట 1949 మార్చి 2 వ తేదీన లక్నోలో ప్రశాంతంగా కన్ను మూసింది.సరోజిని నాయుడు కొన్నిరచనలు:?గోల్డెన్ త్రెషోల్డ్ అనే మొదటి కావ్య సంకలనాన్ని ఆమె 1905లో ప్రచురించారు.?ది బర్డ్ ఆఫ్ టైం: సాంగ్స్ ఆఫ్ లైఫ్ డెత్ అండ్ ది స్ప్రింగ్,?ది ఇండియన్ వీవర్స్,?ది బాంగిల్ సెల్లెర్స్..అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మార్చి 8న ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు.

# కోతులే అజెండాగా ఎలక్షన్స్

హైదరాబాద్, ఫిబ్రవరి 12,తెలంగాణలో మరికొద్ది నెలల్లో పంచాయతీ ఎన్నికల ఢంకా మోగనుంది. దీంతో ఆశావహులు ఇప్పటి నుంచే ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. ఈసారి ఎన్నికల్లో పోటీ చేసేవారు కోతుల సమస్యే ప్రధానంగా ప్రచారంలో దిగనున్నారు. కోతుల బెడదను తీర్చేవారినే సర్పంచ్‌గా కానీ ఎంపీటీసీగా కానీ గెలిపిస్తామంటూ ఓటర్లు కూడా తెగేసి చెబుతున్నారు. పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా పోటీ చేసే ఆశావహులు కూడా ఇప్పటి నుంచే కోతులను పట్టించే పనిలో బిజీ అయ్యారు. కొన్ని గ్రామాల్లో అయితే ముందుగానే తీర్మానాలూ చేసుకున్నారు.2019లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కోతుల బెడద తీర్చినందుకు హనుమకొండ జిల్లాలో ఒకరిని సర్పంచ్‌గా గెలిపించారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామానికి చెందిన ఆర్టీసీ రిటైర్డ్ డ్రైవర్ దూడల సంపత్ రోజుకో వేషం వేసుకుని కోతులను గ్రామం నుంచి తరిమేశాడు. అందరి సహకారంతో రూ.లక్ష వరకు విరాళాలు సేకరించి ఆంధ్రప్రదేశ్ నుంచి మంకీ క్యాచర్‌లను పిలిపించి కోతులను అటవీ ప్రాంతంలో వదిలేలా చేశాడు. దాంతో 2019 ఎన్నికల్లో ఆయన భార్య ప్రమీలను గ్రామస్తులు సర్పంచ్‌గా గెలిపించారు.గ్రామాలు, పట్టణాలు అన్న తేడా లేకుండా రాష్ట్రంలో ఏ మూలన చూసినా కోతుల బెడద ఎక్కువైంది. రాష్ట్రంలో ఏకంగా 35 లక్షలకు పైగా కోతులు ఉన్నాయంట. చిన్నా, పెద్దా అన్న తేడా లేకుండా కోతులు దాడులు చేస్తున్నాయి. కోతుల దాడిలో గాయపడటంతో పాటు గుంపుగా దాడి చేయడంతో ప్రాణాలు సైతం కోల్పోయిన సంఘటనలూ ఉన్నాయి. రాష్ట్రంలో సంవత్సరానికి వెయ్యి మందికి పైగా గాయపడుతుండగా, పదుల సంఖ్యలో చనిపోతున్నారని అధికారులు చెబుతున్నారు. పంట పొలాల్లో ఇష్టారీతిన నాశనం చేసి రైతులకు నష్టాన్ని కూడా కలిగిస్తున్నాయి.రోజురోజుకూ పెరుగుతున్న కోతుల సంఖ్యని తగ్గించేందుకు అధికారులు కొత్త మార్గాలను వెతుకుతున్నారు. కోతుల ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్స్ కోసం 2020 డిసెంబర్‌లో నిర్మల్‌లో అటవీశాఖ ఆధ్వర్యంలో మంకీ రెస్క్యూ, రిహాబిలిటేషన్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేశారు. ఒక డాక్టర్, ఫార్మాసిస్టు, నలుగురు సిబ్బందిని ఈ సెంటర్‌లో నియమించారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు కోతులను పట్టుకొని నిర్మల్‌కి తీసుకొస్తే అక్కడ వాటికి ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ చేస్తారు. కోతులను పట్టుకోవడానికి మంకీ క్యాచర్లు ఒక్కో కోతికి వెయ్యి రూపాయల వరకూ డిమాండ్ చేస్తున్నారు. సుమారు వంద కోతులకు రూ.లక్ష చెల్లించాలనమాట. నిధుల కొరత ఉండటంతో చేసేదేమీలేక అధికారులు చేతులెత్తేశారు. దాంతో ఓటర్లు కూడా తమ సమస్య పరిష్కారానికి పంచాయతీ ఎన్నికలే సరైన సమయమని డిసైడ్ అయ్యారు. కోతుల సమస్య తీర్చిన వాళ్లకే తమ ఓట్లు వేస్తామంటూ కండీషన్ పెట్టడంతో అభ్యర్థులు కూడా ఆ పనిలో పడ్డారు.

# సమ్మర్ లోనే లోకల్ ఎలక్షన్స్

హైదరాబాద్, ఫిబ్రవరి 12, తెలంగాణలో స్థానిక సంస్థల కాలపరిమితి ముగిసి ఏడాది కావస్తోంది.అయినా ఎన్నికల నిర్వహణపై క్లారిటీ రాలేదు. అప్పుడు ఇప్పుడు అంటూ చెప్పడం తప్ప ఒక తేదిని మాత్రం ప్రకటించలేదు. అయితే ఎన్నికలు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. అదే సమయంలో అవసరమైన అధికారులకు శిక్షణ కూడా ఇస్తోంది. అయితే ప్రస్తుతం పదవతరగతి పరీక్షల సమయంలో ఎన్నికలు నిర్వహించడం సరికాదని రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం అంటోంది. రాష్ట్ర ఎన్నికల సంఘం సంయుక్త కార్యదర్శి జయసింహ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. విద్యార్థుల భవిష్యత్‌కు ప్రధానమైన పదవ తరగతి, ఇంటర్ పరీక్షల సమయంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించవద్దని కోరారు.స్థానిక సంస్థల ఎన్నికల కారణంగా గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థులు విద్యాభ్యాసంపై ప్రభావం పడుతుందని, దీంతో వారు ఏకాగ్రత కోల్పోయి తీవ్ర ఒత్తిడికి లోనయ్యే అవకాశం ఉన్నదని సంఘం నాయకులు పేర్కొన్నారు. పదో తరగతి, ఇంటర్ పరీక్షలు ముగిశాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కోరారు. అలాగే గత ఐదేండ్లలో గ్రామపంచాయతీలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసి, వాటి తాలూకు బిల్లులు అందక సర్పంచ్‌లు ఆర్థికంగా కుదేలైపోయారని అన్నారు. వెంటనే సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించి, ఎన్నికలు నిర్వహించాలని ఈసీని కోరుతూ వినతి పత్రం అందించారుఈ సందర్భంగా సంఘం నేతలు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచ్‌లు ఆయా గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనుల బిల్లులు చెల్లించకుండా వారిపై రేవంత్ సర్కార్ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నదని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల ముందు సర్పంచులను ఆదుకుంటామని హామీ ఇచ్చిన రేవంత్ సర్కార్ ఎన్నికలయ్యాక మాట మార్చడం సరికాదన్నారు. ఖచ్చితంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి, ఎస్సీ వర్గీకరణలో తగు న్యాయం చేసి ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**ప్రయత్నాలు చేస్తున్న పార్టీలు**

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల వేడి మొదలైందా? రేవంత్ సర్కార్ నిర్ణయంతో విపక్షాలు మల్లగుల్లాలు పడుతున్నాయా? సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ వేదికగా చేసిన ప్రకటనతో ఎలా చెయ్యాలనే ఆలోచనలో మిగతా పార్టీలు పడ్డాయా? బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఎలా అన్న ప్రశ్న బీఆర్ఎస్, బీజేపీలను వెంటాడుతోందా? తాము సిద్ధమేనని బీఆర్ఎస్ పైకి చెబుతోందా? దీనిపై ఇంకా నిర్ణయం వెల్లడించకుండా బీజేపీ ఎందుకు తాత్సారం చేస్తోంది?రేపో మాపో తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ మొదలుకానుంది. దీనికి సంబంధించి ఒకొక్కటి క్లియర్ చేస్తూ వస్తోంది రేవంత్ సర్కార్. ఇందులో భాగంగా బుధవారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో బీసీ డెడకేటెడ్ కమిషన్ రిపోర్టుపై ఉన్నతాధికారులతో చర్చించనున్నారు సీఎం రేవంత్ రెడ్డి. పంచాయితీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు, ఎన్నికల ఏర్పాట్లపై చర్చించనున్నారు. దీని తర్వాత సర్పంచ్, ఎంపీటీపీ, జెడ్పీటీసీలు ఎన్ని విడతలుగా ఎన్నికలు నిర్వహించాలనే దానిపై ప్రభుత్వం ఓ అంచనాకు రానుంది.ఇక రాజకీయాల విషయానికొద్దాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలనే పట్టుదలతో ఉన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. కులగణన సర్వే అసెంబ్లీ చర్చ సందర్భంగా ఈ విషయాన్ని ప్రస్తావించారు. చట్టపరంగా బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వడం సాధ్యం కాకుంటే పార్టీ పరంగా ఎన్నికల్లో 42 శాతం అమలు చేస్తామని కుండబద్దలు కొట్టేశారు. బీసీ డెడికేటెడ్ కమిషన్ సిఫార్సుల ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీలకు 22 నుంచి 23 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా వస్తాయి. మిగతా 20శాతం సీట్లను పార్టీ పరంగా కేటాయించాలనే నిర్ణయానికి ముఖ్యమంత్రి ఉన్నట్లు అధికార పార్టీల్లో చర్చ జరుగుతోంది.అధికార పార్టీ ఈ విధంగా చేస్తే.. మిగతా పార్టీలు కాంగ్రెస్ దారిలో నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది. డెడికేటెడ్ సిపార్సుల ప్రకారం ఎంపీటీసీ, జెడ్పీటీసీ సీట్లకు 22 శాతం రిజర్వేషన్లు అధికారంగా అమలు చేస్తూనే మిగతా 20శాతం బీసీలకు టికెట్లు ఇవ్వాలని భావిస్తోంది. ఎంపీపీలు, జెడ్పీ ఛైర్మన్ ఎంపికలో దామాషా పాటించాలని నిర్ణయానికి వచ్చినట్టు పార్టీ వర్గాల మాట.స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 42 శాతం కేటాయిస్తే.. మిగతా పార్టీలపై ఒత్తిడి పెరగడం ఖాయం. దీనిపై ఇటు బీఆర్ఎస్, బీజేపీలో తేల్చుకోలేక పోతున్నాయి. ఇటీవల ఆయా పార్టీ సమావేశాల్లో దీనిపై చర్చ జరిగినట్టు తెలుస్తోంది. బీజేపీతోపాటు బీఆర్ఎస్ కూడా దీనిపై మల్లగుల్లాలు పడుతోంది. దీనిపై గతంలో కేటీఆర్ ఓ మాట ప్రస్తావించారు. కాంగ్రెస్ పార్టీ మాదిరిగా తాము కూడా 42 శాతం కేటాయిస్తామని చెప్పేశారు. కానీ.. పార్టీలో పరిస్థితులు ఆ స్థాయిలో లేవని అంటున్నారు. అధికారం పోయిన తర్వాత కేడర్ చెల్లాచెదురైంది. కేడర్ బలహీనం కావడంతో క్షేత్రస్థాయిలోకి వెళ్ల లేని పరిస్థితి కారు పార్టీ నేతలది.

ఇక బీజేపీ విషయానికొద్దాం.బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై సైలెంట్ అయిపోయింది. సిటీ, పట్టణాల్లో ఆ పార్టీ కొంత కేడర్ ఉంది. రూరల్లో మరింత వీక్‌గా కనిపిస్తోంది. ఇటీవల భర్తీ చేసిన పార్టీ మండల అధ్యక్ష పదవులు బీసీలకు 50 శాతం కేటాయించామని బయటకు చెబుతోంది. స్థానిక సంస్థల ఎన్నికలపై ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు. ఈ విషయంలో ఏ విధంగా ముందుకు వెళ్లాలో తెలియని సందిగ్ధంలో ఆ పార్టీ పడినట్టు తెలుస్తోంది. తెలంగాణలో 42 శాతం అమలు చేస్తే.. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇదే నినాదం రావచ్చని అంటున్నారు.

## హైదరాబాద్ లో ఠాగూర్ సీన్ రిపీట్....

హైదరాబాద్, ఫిబ్రవరి 12, వ్యాధి వచ్చిందంటే ఆస్పత్రికి వెళ్లడానికి కూడా ఈ రోజుల్లో చాలా మంది భయపడుతున్నారు. టెస్టులు, ట్రీట్‌మెంట్ పేరుతో ఆస్పత్రులు వేలకు వేలు వసూలు చేస్తున్నాయి. కార్పొరేట్ ఆస్పత్రుల బిల్లులు అయితే లక్షల్లోనే ఉంటున్నాయి. అందుకే చాలా మంది ప్రైవేటు ఆస్పత్రి అంటేనే హడలి పోతున్నారు. వ్యాధి భయం కన్నా ఫీజుల భయమే వారిని టెన్షన్ పెడుతోంది. చాలా ఆస్పత్రుల్లో ఠాగూర్ తరహా సీన్లు కూడా రిపీట్ అవుతున్నాయి. తాజాగా హైదరాబాద్)లోని ఓ ఆస్పత్రి ఠాగూర్ సినిమా సీన్‌ను రిపీట్ చేసింది. చనిపోయిన రోగిరి రెండు రోజులు ట్రీట్‌మెంట్ చేసి లక్షల రూపాయల బిల్లు వేసింది. చివరకు ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లాలని సూచించింది. అక్కకడకు వెళ్లాక అసలు విషయం తెలిసింది. రెండు రోజుల క్రితమే రోగి చనిరిపోయినట్లు వెల్లడించారు. దీంతో బాధిత కుటుంబీకులు ఆస్పత్రి ఎదుట ఆందోలన చేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కడ జిల్లాకు చెందిన సుహాసిని(26) కళ్లు తిరిగి పడిపోవడంతో నెల క్రితం మియాపూర్‌లోని ఓ హాస్పిటల్‌కు బంధువుల తీసుకువచ్చారు. చికిత్స పేరుతో లక్షల రూపాయలు వసూలు చేసినా ఎలాంటి పురోగతి కనిపించలేదు. దీంతో చివరకు డబ్బులు కట్టలేని పరిస్థితి వచ్చింది. దీంతో చేసేది లేక వైద్యులు నిమ్స్‌కు తీసుకెళ్లాలని సూచించారు. నిమ్స్‌కు తరలించగా.. సుహాసిని చనిపోయి రెండు రోజులైందని వెల్లడించారు. దీంతో ఆమె బంధులు షాక్ అయ్యారు.దీంతో రెండు రోజులు ప్రైవేటు ఆస్పత్రి వైద్యులు డబ్బుల కోసం శవానికి చికిత్స చేసినట్లు డ్రామా ఆడారన్న విషయం అర్థమైంది. దీంతో బాధిత కుటుంబీకులు, బంధువులు ఆస్పత్రికి చేరుకుని ఆందోళన చేశారు. రెండు రోజుల క్రితం చనిపోయినా ఎందుకు సమాచారం ఇవ్వలేదని, ట్రీట్‌మెంట్ పేరుతో డ్రామాలాడారని ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బుల కోసం ఇంత దిగజారుతారా అని నిలదీశారు.ట్రీట్‌మెంట్ చేసిన ఘటనపై మీడియాలో వచ్చిన వార్తలను చూసిన తెలంగాణ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహసీరియస్ అయ్యారు. ప్రైవేటు ఆస్పత్రి ఘటనపై విచారణ జరిపించాలని అధికారులను ఆదేశించారు. దీంతో ఫిబ్రవరి 10న వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మియాపూర్‌లోని ఆస్పత్రికి వెళ్లారు, అయితే సిబ్బంది వారిని లోనికి అనుమతించలేదు. మీడియా అక్కడకు చేరుకోవడంతో మీడియాను అపి అధికారులను అనుమతించారు.

# ఏప్రిల్‌లో తెలంగాణ సీఎస్ శాంతికుమారి రిటైర్మెంట్..

హైదరాబాద్, ఫిబ్రవరి 12, అతిపెద్ద పోస్ట్‌లో ఉన్న లేడీ ఆఫీసర్ తీరుతో అధికారులంతా విసిగిపోయారట. తమను పట్టించుకోకపోవడంతో ఇన్నాళ్లూ ఆవేదన పడ్డారట. సమస్యలపై స్పందించకపోయినా సర్దుకుపోయారట. ఉన్నతాధికారులు రిక్వెస్ట్ చేస్తే కూడా ఆ అధికారి అపాయింట్‌మెంట్ ఇవ్వలేదట. ఇవన్నీ మనసులో పెట్టుకుని బాధ పడుతున్న అధికారులంతా..ఇప్పుడు ఒక్కసారిగా రిలాక్స్ అవుతున్నారట. కారణం త్వరలోనే ఆ పెద్ద ఆఫీసర్ రిటైర్ కాబోతున్నారట. ఇంతకీ ఎవరా ఆఫీసర్ అంటే సీఎస్ శాంతికుమారి అంటున్నారు.తెలంగాణ మొట్టమొదటి మహిళా సీఎస్‌గా 2023 జనవరిలో పదవీ బాధ్యతలు చేపట్టారు శాంతికుమారి. పాలనాపరంగా బయట పెద్దగా వివాదాలు, విమర్శలు లేకపోయినా..సహచర అధికారుల్లో మాత్రం శాంతికుమారి తీరుపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. సీఎం తర్వాత ప్రభుత్వ పెద్దగా, మిగతా ఎవాల నుంచి మొదలు ప్రభుత్వంలో పనిచేస్తున్న అధికారులందరికీ బాస్ స్థానంలో ఉన్న శాంతికుమారి అందుకు తగ్గట్టుగా వ్యవహరించడం లేదని చాలాకాలంగా విమర్శలు ఉన్నాయి. వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఐఏఎస్ అధికారులు, జిల్లా కలెక్టర్లను సీఎస్ శాంతికుమారి ఏ మాత్రం పట్టించుకునేవారు కాదని టాక్సెక్రటేరియట్‌లో వివిధ శాఖలకు అధిపతులుగా



పనిచేస్తున్న సీనియర్ ఐఏఎస్ అధికారులతోనూ సీఎస్ శాంతికుమారి సఖ్యతగా ఉండేవారు కాదని తెలుస్తోంది. ఆయా శాఖలకు సంబంధించిన అంశాలపై చర్చించేందుకు కూడా సమయం ఇచ్చేవారు కాదని అధికారులు వాపోతున్నారట.కలెక్టర్లు తమ జిల్లాలకు సంబంధించిన అంశాలపై అపాయింట్‌మెంట్ అడిగినా శాంతి కుమారి స్పందించేవారు కాదని అంటున్నారు. ఇక ఐఏఎస్ అధికారులందరికి పెద్దగా ఉన్న శాంతికుమారి వారి సమస్యలు, ఇబ్బందులను ఏ మాత్రం పట్టించుకునేవారు కాదని, దీంతో అధికారులంతా అమె తీరుపై విసిగిపోయారన్న చర్చ జరుగుతోంది.ఇక అధికారులతోనే కాదు మంత్రులతోనూ సీఎం శాంతికుమారి ఇలానే వ్యవహరించేవారన్న టాక్ వినిపిస్తోంది. సీఎం రేవంత్ రెడ్డిని మినహా మంత్రులను కూడా పెద్దగా పట్టించుకోరట. మంత్రులు, ఐఏఎస్ అధికారుల పరిస్థితే ఇలా ఉంటే సామాన్యుల గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. వివిధ సమస్యలపై సెక్రటేరియట్‌కు వచ్చే విజిటర్స్‌ను సీఎస్ శాంతి కుమారి అస్సలు కలిసేవారు కాదట. గతేడాది నవంబర్‌లో సడెన్‌గా పది రోజుల పాటు అమెరికా పర్యటనకు వెళ్లారు శాంతి కుమారి.అయినా ఎవ్వరికి ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించలేదు. దీంతో అప్పుడు ఆమె స్థాయిలో క్లియర్ చేయాల్సిన ఫైళ్లన్ని పెండింగ్‌లో పడిపోయి పాలనపై ప్రభావం పడిందట. ఇలా ప్రభుత్వ అధికారుల్లో ఆమె తీరుపై చాలా అసంతృప్తి వ్యక్తం అవుతుందట. కానీ కక్కలేక మింగలేక అన్నట్లు ఉన్నతాధికారి కాబట్టి లోలోన బాధపడుతూ వస్తున్నారట. అయితే త్వరలోనే ఆమె రిటైర్ కాబోతుండటంతో ఐఏఎస్ అధికారులంతా బిగ్ రిలీఫ్‌గా ఫీల్ అవుతున్నారట. కొత్తగా వచ్చే సీఎస్ అయినా తమకు తగిన ప్రాధాన్యత ఇచ్చి, సమస్యలను పట్టించుకోవాలని కోరుకుంటున్నారట సెక్రటేరియట్ ఉద్యోగులు

# ఆందోళన బాటలో హలీం నిర్వాహకులు

హైదరాబాద్, ఫిబ్రవరి 12, హైదరాబాద్‌లో హలీం నిర్వాహకులు ఆందోళన చేపట్టారు. తాము ఎంతో కష్టపడి ఏర్పాటు చేసుకున్న హలీం బట్టీలను కూల్చివేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీ సిబ్బందిపై హలీం నిర్వాహకులు మండిపడుతున్నారు. అన్ని అనుమతులు తీసుకునే హలీం స్టాళ్లు నిర్వహిస్తున్నామని, ఇలా చేసి మా పొట్ట కొట్టవద్దంటూ ప్రాధేయపడుతున్నారు. నగరంలో రంజాన్ మాసం వస్తుందంటే ఎక్కడ చూసినా హలీం సందడే కనబడుతుంది. రంజాన్ వస్తుందంటే చాలు.. ఎప్పుడెప్పుడు ఆస్వాదిద్దామా అని హలీం ప్రియులు ఎదురుచూస్తుంటారు. రంజాన్ మాసం ముస్లింలకు ఎంత ప్రత్యేకమైందో.. హలీం మీద ఉన్న ఇష్టం కూడా అంతే స్థాయిలో ఉంటుంది. జనాలు అంతగా ఇష్టపడే హలీంకి సంబంధించిన వ్యాపారాన్ని తమకు కాకుండా చేసి ఇలా ఇబ్బందులు పెడుతున్నారని హలీం నిర్వాహకులు చెబుతున్న మాట.నగరంలోని బంజారాహిల్స్ సలీంనగర్‌లో కొందరు హలీం నిర్వాహకులు రోడ్డెక్కారు. తమకు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా హలీం బట్టీలను కూల్చివేశారని మండిపడుతున్నారు. గత 30 ఏళ్లుగా ఇక్కడే హలీం విక్రయాలు సాగిస్తున్నామని, ఇదే తమ జీవనాధారమని ఇప్పుడు కొత్తగా ఇలా తమ వ్యాపారానికి అడ్డుకట్ట వేయడం సరికాదని అంటున్నారు. మా తాతముత్తాతల దగ్గరి నుంచి ఏటా హలీం వ్యాపారం నిర్వహిస్తున్నామని, గతంలో ఎప్పుడూ ఇలా ఇబ్బందులు ఎదురవలేదని చెబుతున్నారు. మాలాంటి పేదలపైన ఇలా అధికారులు జులుం ప్రదర్శించడం ఎంతవరకు సమంజసమని, దీనిపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పందించి తమ సమస్యకు పరిష్కారం చూపాలని అంటున్నారు. రంజాన్ మాసం దృష్ట్యా ఒక నెల వ్యాపారం నిమిత్తం బట్టీ ఏర్పాటు చేసుకున్నామని, నెల గడిచిన తర్వాత తమంతట తామే వాటిని తొలగిస్తామని.. కానీ, ఇంతలో ఇలా చేసి తమను ఇబ్బందులు పెడుతున్నారని నిర్వాహకులు ఆందోళనతో చెబుతున్నారు.అయితే నిర్వాహకుల దయనీయ పరిస్థితి ఇలా ఉంటే, రోడ్డు పక్కన ఏర్పాటు చేసే హలీం బట్టీల ద్వారా ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతాయని.. అందుకే తొలగించాల్సిన అవసరం ఏర్పడిందని అధికారులు చెబుతున్నారు. ఈ మార్గంలో రాకపోకలు నిర్వహించే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండడానికే ఈ నిర్ణయం తీసుకున్నామని వివరిస్తున్నారు. నియమ నిబంధలను అతిక్రమించి రోడ్డుకు ఇరువైపులా హలీం బట్టీలను ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తప్పవంటూ హెచ్చరిస్తున్నారు.



# వాట్సాప్ తో ఇంద్రకీలాద్రి సేవలు



విజయవాడ, ఫిబ్రవరి 12, వాట్సాప్ ద్వారా ఇంద్రకీలాద్రి సేవలు అందుబాటులోకి వస్తున్నాయి. ఏపీ ప్రభుత్వం పౌర సేవలు సులభముగా పొందడానికి '95523 00009 అనే వాట్సాప్ నెంబర్ ను ప్రవేశ పెట్టింది. ఇందులో భాగంగా దేవాదాయ శాఖ ఏపీలో రెండో ప్రధాన దేవాలయం అయిన విజయవాడ శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దర్శనాలు, సేవలు బుక్ చేసుకోడానికి, విరాళము అందించడాన్ని సులభతరం చేసింది. ప్రతి ఒక్కరూ సులభంగా అర్థం చేసుకునేలా 9552300009 వాట్సాప్ నెంబర్ కు 'హై' అని వాట్సప్ లో మెసేజి చేయడం ద్వారా సేవలు అందుకోవచ్చునని ఆలయ ఈవో కె.రామచంద్ర మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రస్తుతం వాట్సాప్ లో టికెట్ పొందే విధానం

అందుబాటులోకి 150 సేవలు

మన మిత్ర పేరుతో వాట్సాప్ గవర్నెన్స్ సేవలు ప్రారంభించింది. 150కిపైగా సేవలు ఇక్కడ నుంచి ప్రజలు పొందవచ్చని పేర్కొంది. బస్ టికెట్లు మొదలు కొని క్యాస్ట్, ఇన్‌కం సర్టిఫికేట్, దేవాలయాల దర్శనాలు ఇలా 161 సేవలు లభిస్తాయి. కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఇంటి వద్ద నుంచి ఒక్క క్లిక్‌తో చాలా సేవలు లభించనున్నాయి. .ఇక్కడ క్యాస్ట్ సర్టిఫికెట్ పొందాలనుకునే వాళ్లు రెండు విషయాలు తెలుసుకోవాలి. ఓ ఏడాదిలో ఒకసారైనా ఈ క్యాస్ట్ సర్టిఫికెట్ తీసుకున్న వాళ్లు మాత్రమే ఈ వాట్సాప్‌లో క్యాస్ట్ సర్టిఫికేట్ తీసుకోగలరు. అలా తీసుకోని వాళ్లు మాత్రం ఒకసారి నేరుగా వెళ్లి క్యాస్ట్ సర్టిఫికెట్ పొందాల్సి ఉంటుంది. ఆ తర్వాత మీరు ఎప్పుడు కావాలంటే అప్పుడు క్యాస్ట్ సర్టిఫికేట్ పొందగలుగుతారు. మీరు 9552300009 నెంబర్‌ను సేవ్ చేసి పెట్టుకోండి. ఆ తర్వాత వాట్సాప్‌లోకి వెళ్లి ఆ నెంబర్‌కు మెసేజ్ పంపించాల్సి ఉంటుంది. హాయ్ అని పంపించాలి. సర్వర్ బిజీని బట్టి మీకు రిప్లై వస్తుంది. సర్వర్ బిజీగా ఉంటే లేట్‌గా రిప్లై వస్తుంది. లేకుంటే త్వరగా రిప్లై వస్తుంది. రిప్లై వచ్చిన తర్వాత సేవలను అన్వేషించండి అని వస్తుంది. ఆ సేవలను అన్వేషించండి బటన్‌పై క్లిక్ చేస్తే మెయిన్ మెనూలోకి వెళ్తారు. అక్కడ మీరు ఏ కేటగిరిలో సేవలు కావాలనుకుంటున్నారో ఆ విభాగం పై క్లిక్ చేయాలి. మీకు కావాల్సింది క్యాస్ట్ సర్టిఫికెట్ కాబట్టి రెవెన్యూ విభాగంపై క్లిక్ చేయాలి. రెవెన్యూ విభాగంపై క్లిక్ చేస్తే అందులో లభించే సేవల జాబితా మీకు కనిపిస్తుంది. అందులో 13 రకాల సేవలు ఉంటాయి. ఆ సేవల విభాగంలో మీకు క్యాస్ట్ సర్టిఫికెట్ కోసం ప్రత్యేకంగా ఏం కాలమ్ కనిపించదు. కానీ ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్ జారీ అనే విభాగం ఉంటుంది. ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్ జారీ విభాగంపై క్లిక్ చేస్తే ఆధార్ కార్డు ఎంట్రీ చేసేందుకు కాలమ్ కనిపిస్తుంది. మీ ఆధార్ కార్డు ఎంట్రీ చేయాల్సి ఉంటుంది. మీరు ఎంట్రీ చేసిన ఆధార్ కార్డు మీదా కాదా అని చెక్ చేసేందుకు ఓటీపీ కూడా వస్తుంది. అలా వచ్చిన ఓటీపీ ఎంటర్ చేసి వెరిఫై క్లిక్ చేయాలి. ఒకసారి ఆధార్ వెరిఫికేషన్ పూర్తి అయిన తర్వాత మీ తండ్రి, భర్త పేరు, మతం, విద్యార్హతలు, వైవాహిక స్థితి, మెయిల్ ఐడి అడుగుతుంది. ఇక్కడ మెయిల్ ఐడీ అనేది ఆప్షనల్. ఉంటే ఇవ్వొచ్చు లేకుంటే లేదు. ఈ వివరాలు నిర్ధారించుకోమని అడుగుతుంది. ప్రభుత్వం వద్ద ఉన్న వివరాలతో మ్యాచ్ అయితే మీరు తర్వాత దశకు తీసుకెళ్తుంది. ప్రభుత్వం వద్ద ఉన్న రికార్డులతో మీ వివరాలు మ్యాచ్ కాకుంటే మాత్రం అక్కడితో సేవలు ముగిసిపోతాయి. అంటే మీరు నేరుగా వెళ్లి సర్టిఫికెట్ తీసుకోవాలని సూచిస్తుంది. ఒకసారి వివరాలు పూర్తిగా ఇచ్చిన తర్వాత సమర్పించండి అనే ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. అలా క్లిక్ చేసిన తర్వాత వాట్సాప్ ద్వారా వాళ్లకు మెసేజ్ వెళ్తుంది. కాసేపు ఆగిన తర్వాత అక్కడి నుంచి రిప్లై వస్తుంది. అందులో ఇంటిగ్రేటెడ్ సర్టిఫికేట్ అని ఉంటుంది. దాన్ని క్లిక్ చేస్తే మీ వివరాలతో ఓ పేజీ వస్తుంది. అందులో ప్రస్తుతం మీరు ఉన్న అడ్రెస్, పర్మినెంట్ అడ్రెస్ ఒకటై ఉంటే అక్కడ ఉండే ఓ ఆప్షన్‌ను క్లిక్ చేయాలి. లేదంటే ప్రజెంట్ అడ్రెస్ కింద క్లిక్ చేసి అడ్రెస్ రాయాల్సి ఉంటుంది. ఇన్ని వివరాలు ఇచ్చిన తర్వాత కొనసాగించండీ అనే ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. వెంటనే మీకు ఓ నెంబర్ కేటాయిస్తున్నట్లు వస్తుంది. గతంలో మీకు సర్టిఫికెట్ వచ్చి ఉంటే దాన్ని మీరు ఎంటర్ చేయాల్సి ఉంటుంది. అలా ఎంటర్ చేసిన తర్వాత శాశ్వత చిరునామా లేకుంటే తాత్కాలిక చిరునామా అని అడుగుతుంది. అందులో ఏది కావాలంటే దాన్ని మీరు క్లిక్ చేస్తే మీ ఊరి పేరు ఇతర వివరాలు కనిపిస్తాయి. అక్కడ ముందుగా మీరు ఊరి పేరు సెలెక్ట్ చేసుకోవాలి. ఆ తర్వాత మీరు రెండోసారి ఎందుకు అప్లై చేస్తున్నారో చెప్పాల్సి ఉంటుంది. దీనికి రిలేటెడ్‌గా నాలుగు ఆప్షన్స్ ఉంటాయి. స్కూల్, కాలేజీలో అడ్మిషన్ కోసమా లేదా. ఉపాధి కోసమా, ఏవైనా స్కీమ్స్ కోసమా, రుణాల కోసమా, లేదా పేరు దిద్దుబాటు కోసమా అని చెప్పాల్సి ఉంటుంది. అలా క్లిక్ చేసిన తర్వాత ముందుకెళ్లండి అనే ఆప్షన్‌పై నొక్కితే అప్లికెంట్ పూర్తి వివరాలు వస్తాయి. అప్లై చేసిన వ్యక్తి ఎవరు, వయసు, తండ్రి పేరు, ఊరు, ఎప్పుడు అప్లై చేశారు. ఎప్పుడు అప్రూవ్ అయింది. ఇలా అన్ని వివరాలు వస్తాయి. ఆ తర్వాత చివరిగా ఉన్న రెండు ఆప్షన్స్‌పై క్లిక్ చేసి సమర్పించండి అని ఉంటుంది. దాన్ని క్లిక్ చేయాలి. వెంటనే రెవెన్యూ అధికారులకు మీ రిక్వెస్ట్ వెళ్తుంది. ఇంతలో మీకు గతంలో ఇచ్చిన క్యాస్ట్ సర్టిఫికేట్, ఆధార్ కార్డును స్కాన్ చేసి పీడీఎఫ్ రెడీ చేసుకోవాలి. ఇది 1 ఎంబీ లోపు సైజు ఉండాలి. ఆ వివరాలు పంపాలని మెసేజ్ వచ్చిన వెంటనే ఈ రెండూ ఒకే ఫైల్‌లో వాట్సాప్ ద్వారానే పంపించాల్సి ఉంటుంది. ఆ వివరాలు కరెక్ట్ అయితే 40 రూపాయలు చెల్లించాలని చూపిస్తుంది. క్యాస్ట్ సర్టిఫికెట్ మరోసారి జారీ చేస్తున్నందుకు ఈ డబ్బులు వసూలు చేస్తున్నారు. ఈ డబ్బులను కూడా అక్కడే చెల్లించవచ్చు. చెల్లించు అనే ఆప్షన్ కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేసి పేమెంట్ చేయాల్సి ఉంటుంది. పేమెంట్ విజయవంతమైనట్టు కూడా మెసేజ్ వస్తుంది. వచ్చిన వెంటనే సర్టిఫికెట్ వస్తుంది. దాన్ని డౌన్‌లోడ్ చేసుకొని వాడుకోవచ్చు. అందులో ఉండే క్యూఆర్ కోడ్ ద్వారా కూడా మీరు వాడుకోవచ్చు.

క్యాస్ట్ సర్టిఫికేట్‌తోపాటు రెసిడెన్స్, పుట్టిన తేదీ రిలేటెడ్ వివరాలు కూడా ఉంటాయి. అందుకే మూడు విషయాలు ఇంటిగ్రేట్ అయ్యి ఉంటాయి కాబట్టి దీన్ని ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్ అంటారు. ఇదే క్యాస్ట్ సర్టిఫికేట్‌గా కూడా చెల్లుబాటు అవుతుంది.

# వీఐపీ వాహనాల కోసం 10 కోట్లు

విజయవాడ, ఫిబ్రవరి 12, ఏపీలో పర్యటించే విఐపిల కోసం ఈ వాహనాలను వినియోగించనున్నట్లు ప్రభుత్వం చెబుతోంది. పర్యాటక ప్రాంతాలు, తిరుమల వంటి పుణ్యక్షేత్రాల సందర్శనతో పాటుగా వ్యాపార, రాజకీయ కారణాలతో పలువురు వీఐపీలు రాష్ట్రానికి వస్తుంటారు.అసలే ఖాళీ ఖజానా అంటున్నారు చంద్రబాబు. సంక్షేమ పథకాలు అమలు చేయడానికి అక్కడ డబ్బులు లేవని చెబుతున్నారు. కానీ ప్రముఖ భద్రత కోసం 10 బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు కొనుగోలు చేయాలని నిర్ణయించింది. ఇందుకుగాను 10 కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నారు. ఈ మేరకు బుల్లెట్ ప్రూఫ్ వాహనాల కొనుగోలు కోసం ఏపీ హోంశాఖ ఆదేశాలు జారీ చేసింది. పది టయోటా ఫార్చునర్ వాహనాలు కొనుగోలు చేసి.. వాటిని బుల్లెట్ ప్రూఫ్ వాహనాలుగా మార్చాలని ఆదేశాల్లో పేర్కొంది. ఈ వాహనాలు రాష్ట్రంలోని ముఖ్యులతో పాటుగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చి వీఐపీల కోసం ఉపయోగించనుంది. ఈ బుల్లెట్ ప్రూఫ్ వాహనాలకు కొనుగోలు కోసం ఏపీ సర్కార్ రూ. 9.20 కోట్లు ఖర్చు చేయనుంది. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత పాత వాహనాలనే వినియోగిస్తూ వస్తోంది. ఇప్పుడు కొత్తగా వాహనాలను సమకూర్చుకోనుండడం విశేషం.ఏపీలో పర్యటించే విఐపిల కోసం ఈ వాహనాలను వినియోగించనున్నట్లు ప్రభుత్వం చెబుతోంది. పర్యాటక ప్రాంతాలు, తిరుమల వంటి పుణ్యక్షేత్రాల సందర్శనతో పాటుగా వ్యాపార, రాజకీయ కారణాలతో పలువురు వీఐపీలు రాష్ట్రానికి వస్తుంటారు. అలాగే ఏపీ ప్రభుత్వం పెట్టుబడుల ఆకర్షణ మీద ఫోకస్ పెట్టిన తరుణంలో వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు తరచూ పర్యటిస్తుంటారు. అందుకే ఏపీలోని ప్రముఖులతో పాటు రాష్ట్రానికి వచ్చే ముఖ్యులకు రక్షణగా ఉంటాయనే ఉద్దేశంతో కొత్తగా బుల్లెట్ ప్రూఫ్ వాహనాలను ఏపీ ప్రభుత్వం కొనుగోలు చేయనుంది. ఇప్పటికే ఉన్న వాహనాలకు అదనంగా ఇవి అందుబాటులోకి రానున్నాయి. కొత్త వాహనాలు కాబట్టి.. సరికొత్త హంగులు ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్టుగా తెలుస్తోంది.అయితే గతంలో వైసీపీ సర్కార్ వాహనాలను ఇదే మాదిరిగా కొనుగోలు చేసింది ఆ సమయంలో టిడిపి చేసిన విమర్శలు అన్ని ఇన్ని కావు. రాష్ట్రంలో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని అప్పట్లో ఆరోపణలు చేసింది టిడిపి. అయితే ఇప్పుడు సెక్యూరిటీ వాహనాలు ఉన్నా.. అదనంగా కొనుగోలు చేస్తుండడం విశేషం. అయితే 8 నెలల కిందట అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆర్భాటాలకు దూరంగా ఉండాలని భావించింది. ఇదే నిర్ణయాన్ని కూటమి పార్టీల ప్రజాప్రతినిధులకు వర్తింపజేసింది. కానీ ఇప్పుడు ఏకంగా ప్రముఖుల పేరుతో దాదాపు పది కోట్ల రూపాయలు కేవలం వాహనాలకే ఖర్చు చేస్తుండడం విశేషం.చాలావరకు ఆర్భాటాలకు దూరంగా ఉన్నట్లు కూటమి ప్రజాప్రతినిధులు చెబుతున్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉన్నారు. డిప్యూటీ సీఎం గా పవన్ కళ్యాణ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇప్పుడు వీరిద్దరికీ ప్రత్యేక ప్రోటోకాల్ ప్రకారం సెక్యూరిటీ కల్పిస్తున్నారు. మిగతా 23 మంది మంత్రులకు సైతం హై సెక్యూరిటీ ఉంది. అయితే ఇప్పుడు ప్రముఖుల పేరుతో ఈ కొత్తగా వాహనాలను సమకూర్చుకుంటున్నారు. అయితే ప్రభుత్వ అవసరాల కోసం అని చెబుతున్నారు. అయితే ఇవి రాష్ట్రానికి వచ్చే ప్రముఖుల కోసం అని చెప్పుకొస్తున్నారు. దీనిపై రకరకాల కామెంట్స్ వినిపిస్తున్నాయి. అప్పట్లో వైసీపీ సర్కార్ వాహనాలను కొనుగోలు చేస్తే సోషల్ మీడియా వేదికగా ప్రత్యర్థులు ప్రచారం చేశారు. ఇప్పుడు కూడా అదే మాదిరిగా ప్రత్యర్థులు ప్రచార అస్త్రంగా మార్చుకునే అవకాశం కనిపిస్తోంది

# తిరుమలలో రెడీ అవుతున్న ఫైవ్ స్టార్ హోటల్

తిరుమల, ఫిబ్రవరి 12,ప్రముఖ ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో త్వరలోనే స్టార్ హోటల్ కొలువు దీరనుంది. తిరుపతిలోని ఎస్వీ జూ పార్క్ సమీపంలో ఒబెరాయ్ గ్రూప్ సెవెన్ స్టార్ లగ్జరీ రిసార్ట్ నిర్మించనుంది. తిరుపతిలో ఒబెరాయ్ గ్రూప్ సెవెన్ స్టార్ హోటల్ నిర్మాణానికి మూడేళ్ల క్రితం అడుగులు పడ్డాయి. అయితే వివిధ కారణాలతో ఈ ప్రాజెక్టు ముందుకు సాగలేదు. అయితే ఎట్టకేలకు మూడేళ్ల తర్వాత ఒబెరాయ్ సెవెన్ స్టార్ హోటల్ నిర్మాణానికి అడ్డంకులు తొలిగిపోయాయి. త్వరలోనే ఈ ప్రాజెక్ట పట్టాలెక్కనుంది.తిరుపతిలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడంతో పాటుగా స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో 2021లో అప్పటి వైసీపీ సర్కారు హయాంలో ఈ ప్రాజెక్టును ప్రకటించారు. ఆ నిర్ణయం ప్రకారం.. ఒబెరాయ్ గ్రూప్‌కు చెందిన మెస్సర్స్ ముంతాజ్ హోటల్స్ లిమిటెడ్.. తిరుపతిలో లగ్జరీ రిసార్ట్ నిర్మించనుంది. ఇది పూర్తి అయితే రాయలసీమలోనే తొలి సెవన్ స్టార్ హోటల్‌గా నిలవనుంది. మూడేళ్ల క్రితం ఈ ప్రాజెక్టును ప్రకటించినప్పటికీ అనేక కారణాలతో ఆగిపోయింది. అయితే ఏపీ ప్రభుత్వం చొరవతో తిరిగి పనులు మొదలయ్యాయి. తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ అనుమతులు కూడా తాజాగా మంజూరయ్యాయి. ఏడాదిన్నర కాలంలో నిర్మాణాలు పూర్తిచేసేలా పనులు ప్రారంభించారు.ఒబెరాయ్ గ్రూప్ హోటల్ నిర్మాణానికి తిరుపతి రూరల్ మండలం పేరూరు గ్రామంలో 20 ఎకరాలను వైసీపీ ప్రభుత్వం కేటాయించింది. ఈ స్థలాన్ని 66 ఏళ్ల లీజుకు కేటాయిస్తూ 2022లో జీవో జారీ అయ్యింది. 2023 జులైలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శంకుస్థాపన కూడా చేశారు. అయితే రిసార్ట్ నిర్మాణ పనులు మాత్రం మొదలెట్టలేదు.మరోవైపు తిరుమల కొండ కింద ఇలాంటి రిసార్ట్ వద్దంటూ హిందూ సంఘాలు ఆందోళనలు కూడా చేపట్టాయి. అలాగే పేరుపైనా అభ్యంతరం వ్యక్తం చేశాయి. ఈ నేపథ్యంలోనే ఒబెరాయ్ సంస్థ ముంతాజ్ పేరుతో ఉన్న బోర్డు తొలగించి ట్రైడెంట్ గ్రూప్ అనే బోర్డు పెట్టింది. తాజాగా తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ నుంచి అనుమతులు కూడా రావటంతో.. ఒబెరాయ్ గ్రూప్ రిసార్ట్ నిర్మాణ పనులు మొదలెట్టింది. ఏడాదిన్నర కాలంలో నిర్మాణం పూర్తి చేసే లక్ష్యంతో పనులు జరుపుతున్నారు



# హైవోల్టేజ్‌కు ఏపీ పాలిటిక్స్

విజయవాడ, ఫిబ్రవరి 12, ఈ నెల 24 నుంచి ఏపీ అసెంబ్లీ సెషన్ ప్రారంభం కానుంది. సభాసమరం స్టార్ట్ కాకముందే ఇంతలోపే ఏపీ పాలిటిక్స్ హైవోల్టేజ్‌కు చేరుకుంటున్నాయి. మాజీ సీఎం జగన్ చుట్టే వ్యవహారం తిరుగుతోంది. వైసీపీకి పదకొండు సీట్లే ఉన్నాయ్..ప్రతిపక్ష హోదా ఇవ్వలేమని కూటమి సర్కార్ అంటోంది. తమకు ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వెళ్తామని వైసీపీ డిమాండ్ చేస్తోంది.ఈ పరిస్థితుల్లో ఏపీ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు మీడియా ముందుకు వచ్చి..పెద్ద బాంబే పేల్చారు. జగన్‌కు ప్రతిపక్ష హోదా ఇవ్వలేమని చెప్తూనే..సభకు రాకపోతే వేటేనని కరాఖండిగా చెప్పేశారు. 60 రోజులు సభకు రాకపోతే ఆటోమేటిక్‌గా సభ్యత్వం రద్దు అవుతుందని..అది రూల్స్ బుక్‌లోనే ఉందని గుర్తు చేస్తున్నారు. దీంతో మరోసారి హీటెక్కాయి ఏపీ పాలిటిక్స్.గత ఏడాది జూన్ తర్వాత జరిగిన ఏపీ అసెంబ్లీలో అధికార పక్షమే ఉంది. విపక్ష వైసీపీ అయితే సభకు వెళ్లడం లేదు. తమకు ప్రతిపక్ష హోదా ఇవ్వాలని కోరుతోంది. కానీ అది అయ్యే పని కాదని రూల్స్‌ను ప్రస్తావిస్తోంది కూటమి ప్రభుత్వం. ఈ నేపథ్యంలో ఏకంగా 15రోజుల పాటు జరగబోతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు వైసీపీ హాజరు అవుతుందా అన్నది ఆసక్తిని పెంచుతోంది.అసెంబ్లీకి రాకపోతే అనర్హత వేటు అని ఒక పక్కన డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు స్పష్టం చేశారు. దాంతో వైసీపీ సభకు అటెండ్ కాక తప్పదా అన్న చర్చ జరుగుతోంది. అసెంబ్లీలో కూటమి పార్టీలకే 164 సీట్లు ఉన్నాయి. వైసీపీకి 11 మంది ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారు. దాంతో పాటు విపక్ష హోదా ఇవ్వరు కాబట్టి జగన్‌తో పాటు అంతా సాధారణ ఎమ్మెల్యేలుగానే ఉంటారు.సాధారణ ఎమ్మెల్యేగా ఉంటే తనకు ఇచ్చే సమయం కూడా తక్కువగా ఉంటుందని అంటున్నారు జగన్. విపక్ష నేతగా ఉంటే కచ్చితంగా మైక్ దక్కుతుందని భావిస్తున్నారు. అపోజిషన్ హోదా ఉంటే సీఎం కానీ మంత్రులు కానీ మాట్లాడిన తర్వాత కౌంటర్ చేయడానికి వీలు ఉంటుంది. కానీ ఈసారి జగన్ సభకు వస్తే ఒక సాధారణ సభ్యుడికి ఇచ్చినట్లే అతి తక్కువ సమయం దక్కనుంది.ప్రతిపక్ష హోదా లేకపోతే మాట్లాడేందుకు ఎక్కువ టైమ్ ఇవ్వరని..సభకు రాకుండా ఉంటే అనర్హత వేటు వెంటాడుతోంది. కూటమి ప్రభుత్వం పెద్ద వ్యూహంతోనే ఈ బడ్జెట్ సమావేశాలకు వెళ్తుందనే ప్రచారం జరుగుతోంది. ప్రతిపక్ష హోదా ఇవ్వలేదన్న సాకు చూపి వైసీపీ సభకు అటెండ్ కాకపోతే..11 మంది ఎమ్మెల్యేల మీద వేటు వేసే అంశాన్ని పరిశీలిస్తుందట. అందులో భాగంగానే స్పీకర్, డిప్యూటీ స్పీకర్ మీడియా ముందుకు వచ్చి మరీ చెప్పేశారని అంటున్నారు. ఒకవేళ చర్యలు తీసుకుంటే కూడా స్పీకర్ నిర్ణయాన్ని కోర్టులు కూడా తప్పు పట్టే అవకాశాలు ఉండవని లెక్కలు వేసుకుంటున్నారట.సిచ్యువేషన్ చూస్తుంటే బాల్ ఇప్పుడు వైసీపీ కోర్టులోనే ఉన్నట్లు కనిపిస్తోంది. వైసీపీ సభ్యులు సభకు అటెండ్ కాకపోతే ఏదో ఒక డెసిషన్ తీసుకోవాలని కూటమి సర్కార్ భావిస్తోందట. ఆ విషయం స్పీకర్, డిప్యూటీ స్పీకర్ మాటల్లో స్పష్టంగా అర్థమవుతోంది. ఈ క్రమంలో అసెంబ్లీ సమావేశాలకు వెళ్లబోనని ఇప్పటికే చెప్పేశారు వైసీపీ అధినేత జగన్. ఈ నెల 12న పార్టీ ముఖ్య నేతలతో సమావేశం అవుతారని..ఆ మీటింగ్‌లో అసెంబ్లీకి హాజరు కావాలా వద్ద అన్న దానిపై ఫైనల్ డెసిషన్ తీసుకుంటారని అంటున్నారు.అయితే చాలామంది వైసీపీ నేతలు మాత్రం శాసనసభా సమావేశాలకు వెళ్లడమే బెటరనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారట. ఇచ్చిన టైమ్‌లోనే అధికార పక్షాన్ని ఇరకాటంలో పెట్టేలా సబ్జెక్ట్ ప్రిపేర్ చేసుకుని వెళ్లాలని సూచిస్తున్నారట. ఒకవేళ సభలో మాట్లాడే టైమ్ ఇవ్వకపోతే వాకౌట్ చేసి ప్రెస్‌మీట్ పెట్టే అవకాశం ఉండనే ఉందని గుర్తు చేస్తున్నారట. జగన్ అసెంబ్లీకి హాజరవుతారా లేదా అనే ఉత్కంఠ కంటిన్యూ అవుతోంది. అయితే 11మందిలో ఫస్ట్ టైమ్ ఎమ్మెల్యేలు అయిన కొందరు వైసీపీ సభ్యులు..తమ నియోజకవర్గ సమస్యలను చెప్పుకోవాలని ఆశ పడుతున్నారు. అధ్యక్షా అని సభలో తన గళం వినిపించాలని అనుకుంటున్నారట. దాంతో జగన్ మనసు మార్చుకుని అసెంబ్లీ హాజరవుతారా.? లేక ఏమైనా చేసుకోనీ అని ప్రతిపక్ష హోదా డిమాండ్‌కే కట్టుబడి ఉంటారా అన్నదే చర్చగా ఉంది. చూడాలి మరి ఏమి జరుగుతుందో.



# కోళ్ల మరణానికి బర్డ్ ఫ్లూయే కారణం...

ఏలూరు, ఫిబ్రవరి 12, ఆంధ్రప్రదేశ్ కోళ్ల ఆకస్మిక మరణాలకు కారణం తెలిసింది. గోదావరి జిల్లాల్లో గత కొద్ది వారాలుగా లక్షల సంఖ్యలో కోళు చనిపోవడంతో కలకలం రేగింది. ఏపీ తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వైరస్ ప్రభావంతో భారీగా కోళ్లు చనిపోయాయి. ఖమ్మం, సత్తుపల్లితో పాటు ఉభయ గోదావరి జిల్లాల్లో పెద్ద సంఖ్యలో కోళ్లు చనిపోయాయి.ఈ క్రమంలో చనిపోయిన కోళ్ల నమూనాలను పశు సంవర్ధక శాఖ అధికారులు వ్యాధి నిర్ధారణ కోసం భోపాల్‌కు పంపించారు. పశ్చిమగోదావరి జిల్లాలోని రెండు ప్రాంతాల్లో కోళ్ల మరణాలకు ఏవియన్ ఇన్‌ఫ్లూయెంజా (హెచ్‌ఎన్1 -బర్డ్ ఫ్లూ వైరస్‌ను గుర్తించారు. ఏపీలోని పలు ప్రాంతాల్లో చనిపోయిన కోళ్ల నుంచి తీసిన నమూనాలను మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో ఉన్న నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హైసెక్యూ రిటీ యానిమల్ డిసీజెస్ పరీక్షలకు పంపారు.పశ్చిమగోదావరి జిల్లా తణుకు మండలం వేల్పూరు, తూర్పు గోదావరి జిల్లా పెరవలి మండలం కానూరు అగ్రహారంలోని కోళ్ల ఫారంల నుంచి పంపిన నమూనాలు పాజిటివ్ గుర్తించారు. పశుసంవర్ధక శాఖ అధికారులు రెండు జిల్లాల్లోని కోళ్ల ఫారాల్లో కోళ్లను పూడ్చి పెట్టారు.కోళ్ల ఫారంలకు కిలోమీటరు దూరం వరకు రెడ్ అలర్ట్ ప్రకటించారు. పరిసర ప్రాంతా ల్లో వైరస్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. రెడ్ జోన్‌లో ప్రత్యేక బృందాలతో నిఘా ఏర్పాటు చేవారు. కోళ్ల ఫారాల్లో పనిచే స్తున్న కార్మికుల ఆరోగ్య పరిస్థితిని గమనిస్తున్నారు. కోళ్లకు సంక్రమిస్తున్న వ్యాధులపై రైతులకు అవగాహన సదస్సులు నిర్వ హిస్తున్నారు.ఏటా కొల్లేరు ప్రాంతానికి వివిధ దేశాల నుంచి వచ్చే వలస పక్షుల్లో ఉండే వైరస్ ద్వారా బర్డ్ ఫ్లూ వ్యాప్తి చెందినట్టు భావిస్తున్నారు. కొల్లేరుకు వచ్చిన పక్షులు నీటిలో రెట్టలు వేసే సమయంలో ఆ వైరస్ జలాశయాల్లోకి చేరు తోంది. నీటి ప్రవాహంతో కోళ్లకు సంక్రమిస్తున్నట్టు అంచనా వేశారు.నవంబరు, డిసెంబరు, జనవరి నెలల్లో ఉష్ణోగ్రతలు తక్కువగా ఉండటంతో వైరస్ వేగంగా వ్యాప్తి చెందిందని పశు సంవర్ధక శాఖ అధికారులు చెబుతున్నారు. మొదట్లో చనిపోయిన వాటిని పూడ్చి పెట్టకుండా బయట పడేయడంతో వైరస్ వ్యాప్తి చెందినట్టు గుర్తించారు. ఉష్ణోగ్రతలు 32 నుంచి 34 డిగ్రీల మధ్య ఉంటే బర్డ్ ఫ్లూ వైరస్ జీవించలేదని ప్రస్తుతం రాష్ట్రంలోని అధిక శాతం ప్రాంతాల్లో 34 డిగ్రీల పైనే నమోదవుతున్నందున వైరస్ వ్యాప్తి చెందలేదని భావిస్తున్నారు.బర్డ్ ఫ్లూగా గుర్తించిన రెండు పారాల్లోని కోళ్లు, గుడ్లను పూడ్చి పెట్టాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలిచ్చినట్టు ఏపీ పశు సంవర్ధక శాఖ ప్రకటించింది. పూడ్చి పెట్టే ఒక్కో కోడికి రూ.90 చొప్పున పరిహారం అందిస్తామని చెప్పారు. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా రెండు కోళ్ల ఫారాల చుట్టూ కిలోమీటరు పరిధిలో రెడ్ అలర్ట్ ప్రక టించారని అక్కడ మాత్రమే చికెన్ దుకాణాలు మూసివేయాలని మిగిలిన చోట్ల ఆంక్షలు లేవని స్పష్టత ఇచ్చారు.వైరస్ వ్యాపించిన 10 కిలోమీటర్ల పరిధి లోనూ నిఘా పెట్టి పర్యవేక్షిస్తున్నట్టు పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ దామోదర్ నాయుడు తెలిపారు. . రాష్ట్రంలోని మిగి లిన ప్రాంతాల్లో కోళ్లకు ఇబ్బంది లేదన్నారు. కోడి మాంసాన్ని అధిక ఉష్ణోగ్రతల వద్ద ఉడికిస్తున్నందున ఎలాంటి భయం లేకుండా తినొచ్చని చెబుతున్నారు.

# డయాబెటిస్‌ను మట్టుబెట్టే యోగాసనాలు.. ఇలా చేస్తే మీకు ఆరోగ్యం పదిలం!




యోగా అనేది ఒక ప్రాచీన భారతీయ వ్యాయామం, ఇది శారీరక, మానసిక , ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సహాయపడుతుంది. యోగాలో వివిధ రకాల భంగిమలు, శ్వాస వ్యాయామాలు, ధ్యానం ఉంటాయి. యోగా చేయడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. దీని వల్ల కండరాలను బలోపేతం చేయడంతో పాటు రక్త ప్రవాహాన్ని పెంచడంలో సహాయపడుతుంది. గుండె జబ్బులు, అధిక రక్తపోటు, మధుమేహం , ఆర్థరైటిస్ వంటి దీర్ఘకాలిక పరిస్థితులను నిర్వహించడానికి కూడా సహాయపడుతుంది. డయాబెటిస్ సమస్యలు ఉన్నవారు క్రమం తప్పకుండా ఈ తొమ్మిది యోగా భంగిమలు చేస్తూ దాని నుంచి ఉపశమనం పొందవచ్చు. తాడాసనం : తాడాసనం నిలబడే భంగిమలలో ఒకటి. దీనిని చేయడం వలన శరీరం నిటారుగా ఉండి, కాళ్ళు , చేతులు బలంగా అవుతాయి. డయాబెటిస్ ఉన్నవారికి ఇది చాలా మంచిది. వృక్షాసనం భంగిమ బ్యాలెన్స్ ను మెరుగుపరుస్తుంది , కాళ్ళను బలోపేతం చేస్తుంది. ఇది డయాబెటిస్ ఉన్నవారికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. త్రికోణాసనం భంగిమ శరీరాన్ని సాగదీస్తుంది, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అధో ముఖ శ్వానాసనం భంగిమ రక్త ప్రవాహాన్ని మెరుగుపరుస్తుంది . ఒత్తిడిని తగ్గిస్తుంది. ఇది డయాబెటిస్ ఉన్నవారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. భుజంగాసనం భంగిమ వెన్నెముకను బలోపేతం చేస్తుంది మరియు జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ధనురాసనం : ధనురాసనం భంగిమ ప్యాంక్రియాస్‌ను ఉత్తేజపరుస్తుంది , ఇన్సులిన్ ఉత్పత్తిని పెంచుతుంది. ఇది డయాబెటిస్ ఉన్నవారికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. హలాసనం భంగిమ థైరాయిడ్ గ్రంథిని ఉత్తేజపరుస్తుంది . జీవక్రియను మెరుగుపరుస్తుంది. విపరీత కరణి భంగిమ రక్త ప్రవాహాన్ని మెరుగుపరుస్తుంది , ఒత్తిడిని తగ్గిస్తుంది. శవాసనం భంగిమ శరీరాన్ని, మనస్సును విశ్రాంతింపజేస్తుంది. ఇది డయాబెటిస్ ఉన్నవారికి చాలా మంచిది. వీహెచ్ కు రేవంత్ కీలక పదవి - ఊహించని నిర్ణయం..!! ఈ యోగా భంగిమలు డయాబెటిస్‌ను నియంత్రించడానికి , ఆరోగ్యంగా ఉండటానికి సహాయపడతాయి. డయాబెటిస్ ఉన్నవారు యోగా చేసేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. యోగా చేసే ముందు మరియు తరువాత మీ రక్తంలో చక్కెర స్థాయిని తనిఖీ చేసుకోండి. యోగా గురువు పర్యవేక్షణలో యోగా చేయడం మంచిది. మీకు నొప్పిగా అనిపిస్తే, వెంటనే యోగా చేయడం ఆపండి. మీకు ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే, యోగా చేయడం ప్రారంభించే ముందు మీ వైద్యుడిని సంప్రదించండి.

# అసిడిటీతో అల్లాడిపోతున్నారా.. ఇదిగో సత్వరం తగ్గించే హోం రెమెడీస్!

అసిడిటీ అనేది చాలా మందికి సాధారణ సమస్యగా మారిపోయింది. గ్యాస్ట్రిక్ గ్రంథులు ఎక్కువ మోతాదులో ఆమ్లాన్ని ఉత్పత్తి చేయడం వల్ల ఏర్పడుతుంది. సాధారణంగా, ఆమ్లం జీర్ణక్రియకు అవసరమయ్యే సహజ రసాయనం అయినప్పటికీ, ఇది అధిక మోతాదులో ఉత్పత్తి అయితే పేగు గోడలపై ప్రభావం చూపించి అసౌకర్యాన్ని కలిగిస్తుంది. దీనివల్ల కడుపులో మంట, నొప్పి, పుల్లటి తేన్పులు, ఛాతీలో మంట వంటి సమస్యలు వస్తాయి. అధికమైన అసిడిటీ ఉంటే తలనొప్పి, వాంతులు కూడా రావచ్చు. అయితే, కొన్ని సహజ సిద్ధమైన ఇంటి చిట్కాలతో అసిడిటీని తగ్గించుకోవచ్చు. అసిడిటీని కలిగించే ప్రధాన కారణాలు: వేళకు ఆహారం తీసుకోకపోవడం, ఎక్కువగా కారం, మసాలాలు, నూనెతో చేసిన ఆహారాన్ని తీసుకోవడం. కార్బొనేటెడ్ డ్రింక్స్ (సోడాలు, కోక్) ఎక్కువగా తాగడం. ఆల్కహాల్, ధూమపానం అలవాటు అసిడిటీని కలిగిస్తాయి. రోజువారి జీవనశైలిలో మార్పులు రావడం కూడా కడుపులో మంట, అసిటిడీ సమస్యలకు కారణమవుతుంది. ఒత్తిడి, టెన్షన్ ఎక్కువగా ఉండటం, తగినంతగా నీరు తాగకపోవడం, నిద్రలేమి, సరిగ్గా నడక, వ్యాయామం చేయకపోవడం వంటి కారణాలు సమస్యలను పెంచుతాయి. ఎక్కువగా కాఫీ, టీ తీసుకోవడం, ఎక్కువ సమయం ఖాళీ కడుపుతో ఉండడం, కొంతమందికి గ్యాస్ట్రిక్ సమస్యలకు జన్యుపరమైన కారణాలు కూడా ఉంటాయి. ంశ్రీబనీ ఖీవజీట విడాకుల బాట పట్టిన స్టార్ హీరో, హీరోయిన్..? నెల రోజులకే తీసుకోవాల్సిన జాగ్రత్తలు: వేళకు ఆహారం తీసుకోవాలి. ఎక్కువగా కారం, మసాలాలు, నూనెతో చేసిన ఆహారానికి దూరంగా ఉండాలి. రోజుకు కనీసం 8 గ్లాసుల నీరు తాగాలి. ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. అధిక బరువు కూడా అసిడిటీకి కారణం కావచ్చు. కాబట్టి బరువును అదుపులో ఉంచుకోవడం ముఖ్యం. ధూమపానం , మద్యపానం అసిడిటీని పెంచుతాయి. కాబట్టి వీటికి దూరంగా ఉండాలి. ఇంటి చిట్కాలు: సోంపు గింజలను నమలడం వల్ల అసిడిటీ తగ్గుతుంది. పుదీనా ఆకులు జీర్ణక్రియకు సహాయపడతాయి. అసిడిటీని తగ్గిస్తాయి. పుదీనా ఆకులను నీటిలో మరిగించి ఆ నీటిని తాగవచ్చు. అల్లం జీర్ణక్రియకు చాలా మంచిది. ఇది అసిడిటీని కూడా తగ్గిస్తుంది. అల్లం ముక్కను నమలవచ్చు లేదా అల్లం టీ తాగవచ్చు. తులసి ఆకులు అసిడిటీని తగ్గించడంలో సహాయపడతాయి. తులసి ఆకులను నమలవచ్చు లేదా తులసి టీ తాగవచ్చు. పెరుగులో లాక్టిక్ యాసిడ్ ఉంటుంది, ఇది అసిడిటీని తగ్గిస్తుంది. భోజనం తర్వాత పెరుగు తినడం మంచిది. చల్లటి పాలు తాగడం వల్ల అసిడిటీ తగ్గుతుంది. ఖనీలివతీవట ఃఎ నిమ్మరసం-తేనె: నిమ్మరసం అసిడిటీని పెంచుతుందని చాలామంది అనుకుంటారు, కానీ ఇది నిజం కాదు. నిమ్మరసం జీర్ణక్రియకు సహాయపడుతుంది మరియు అసిడిటీని తగ్గిస్తుంది. ఒక గ్లాసు నీటిలో నిమ్మరసం పిండి వేసుకుని తాగవచ్చు. కొబ్బరి నీరు అసిడిటీని తగ్గించడంలో సహాయపడుతుంది. అరటిపండులో పొటాషియం ఉంటుంది, ఇది అసిడిటీని తగ్గిస్తుంది. ఓట్స్ లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది, ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది మరియు అసిడిటీని తగ్గిస్తుంది. తేనె అసిడిటీని తగ్గించడంలో సహాయపడుతుంది. ఒక చెంచా తేనెను గోరువెచ్చని నీటిలో కలిపి తాగవచ్చు. ఆపిల్ సైడర్ వెనిగర్ కూడా అసిడిటీని తగ్గించడంలో సహాయపడుతుంది. ఒక చెంచా ఆపిల్ సైడర్ వెనిగర్‌ను ఒక గ్లాసు నీటిలో కలిపి తాగవచ్చు. ఖీవఇనీఎవనిటవట ఈనీతీ జనీబీ "కళ్ళు మసకబారటం వెనుక కారణాలు ఇవే... జాగ్రత్త!" ఈ వంటింటి చిట్కాలు సాధారణంగా అసిడిటీని తగ్గించడానికి సహాయపడతాయి. మీకు తరచుగా అసిడిటీ వస్తుంటే, వైద్యుడిని సంప్రదించడం మంచిది. కొన్ని సందర్భాలలో, అసిడిటీకి కారణం ఇతర ఆరోగ్య సమస్యలు కావచ్చు. కాబట్టి వైద్యుడిని సంప్రదించడం ముఖ్యం.



# పాలమీగడ లాంటి అందం మీ సొంతం కావాలంటే ఇదిగో చిట్కా!

పాలమీగడ చర్మ సౌందర్యానికి చాలా మంచిది. ఇది సహజమైన మాయిశ్చరైజర్, ఇది చర్మాన్ని మృదువుగా మరియు తేమగా ఉంచడానికి సహాయపడుతుంది. పాలమీగడలో లాక్టిక్ యాసిడ్ ఉంటుంది, ఇది చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేయడానికి ,చనిపోయిన చర్మ కణాలను తొలగించడానికి సహాయపడుతుంది. ఇది చర్మాన్ని ప్రకాశవంతంగా, యవ్వనంగా కనిపించేలా చేస్తుంది. పాలమీగడ ఫేస్ మాస్క్: పాలమీగడను వివిధ రకాలుగా ఉపయోగించవచ్చు. దీనిని నేరుగా చర్మంపై రాయవచ్చు లేదా ఇతర పదార్థాలతో కలిపి ఫేస్ మాస్క్‌గా ఉపయోగించవచ్చు. పాలమీగడ - తేనె కలిపిన ఫేస్ మాస్క్ చర్మాన్ని తేమగా ఉంచడానికి , ప్రకాశవంతం చేయడానికి సహాయపడుతుంది. పసుపు - పాలమీగడ తో చేసిన ఫేస్ మాస్క్ మొటిమలను నివారించడానికి , చర్మాన్ని శుభ్రంగా ఉంచడానికి సహాయపడుతుంది. పాలమీగడ- శనగపిండి తో చేసిన ఫేస్ మాస్క్ చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేయడానికి, మచ్చలను తగ్గించడానికి సహాయపడుతుంది. విడాకుల బాట పట్టిన స్టార్ హీరో, హీరోయిన్..? నెల రోజులకే యవ్వనంగా కనిపించేలా: పాలమీగడను ఉపయోగించే ముందు, మీ చర్మంపై చిన్న ప్రదేశంలో పరీక్షించడం మంచిది. మీకు ఎలాంటి అలెర్జీలు లేవని నిర్ధారించుకున్న తర్వాత, మీరు దానిని మీ ముఖానికి , మెడకు రాయవచ్చు. పాలమీగడను మీ చర్మంపై 15-20 నిమిషాల పాటు ఉంచండి, ఆపై గోరువెచ్చని నీటితో కడిగేయండి. ఇలా తరచూ చేయడం వల్ల చర్మాన్ని తేమగా ఉంచుతుంది. చర్మాన్ని ప్రకాశవంతం చేస్తుంది. మొటిమలను నివారిస్తుంది. చర్మంపై మచ్చలను తగ్గిస్తుంది. చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేస్తుంది. చర్మాన్ని మృదువుగా చేస్తుంది. చర్మాన్ని యవ్వనంగా కనిపించేలా చేస్తుంది. అయితే పాలమీగడను ఉపయోగించేటప్పుడు కొన్ని విషయాలు గుర్తుంచుకోవాలి. ముఖ్యంగా పాలమీగడను తాజాగా ఉపయోగించండి. పాలమీగడను మీ చర్మంపై ఎక్కువసేపు ఉంచవద్దు. పాలమీగడను ఉపయోగించిన తర్వాత మీ చర్మాన్ని తేమగా ఉంచండి. దీనిని ఉపయోగించే ముందు ముఖ్యంగా మీ చర్మాన్ని శుభ్రంగా ఉంచండి. మీ చర్మాన్ని సూర్యుని నుండి రక్షించండి.ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి. తగినంత నిద్ర పొందండి. మీరు పాలమీగడను ఉపయోగించడం గురించి మరింత సమాచారం తెలుసుకోవాలనుకుంటే చర్మ నిపుణుడిని సంప్రదించవచ్చు.



# ఖాళీ కడుపుతో ఈ నీరు తాగితే కొలెస్ట్రాల్ కరిగిపోవాల్సిందే.. ఇలా ట్రై చేస్తేనే!

ధనియాలు సాధారణంగా మనందరికీ తెలిసిన ఒక సుగంధ ద్రవ్యం. వీటిని కూరల్లో వేస్తే మంచి రుచి వస్తుంది. అయితే ధనియాలలో అనేక ఔషధ గుణాలు కూడా ఉన్నాయి. వీటిల్లో ఐరన్, మెగ్నీషియం, ఫైబర్ పుష్కలం. ధనియాలను ఆహారంలోనే కాదు.. వాటిని నీటిలో నానబెట్టి ఆ నీరును తాగుతారు. ధనియాల నీరు తాగడం ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఇది ఆయుర్వేదంలో ప్రాచీన కాలం నుండి ఉపయోగించబడుతోంది. ధనియాలో ఉండే ఔషధ గుణాలు శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. దీనిని ప్రత్యేకంగా తెల్లవారుజామున తాగడం వల్ల శరీరానికి మరిన్ని లాభాలు పొందవచ్చు. జీర్ణక్రియకు సహాయపడుతుంది: ధనియాల నీరు జీర్ణక్రియకు చాలా మంచిది. ఇది కడుపులో మంటను తగ్గిస్తుంది . అజీర్ణాన్ని నివారిస్తుంది. ధనియాలలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది, ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. శని పీడ వదిలినట్టే, ఇక ఈ రాశుల వారికి పట్టిందల్లా బంగారమే..! రోగనిరోధక శక్తిని పెంచుతుంది: ధనియాలలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మన శరీరానికి హాని కలిగించే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి సహాయపడతాయి. ధనియాల నీరు తాగడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. మనం తరచుగా అనారోగ్యానికి గురికాకుండా ఉంటాము. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రిస్తుంది: ధనియాల నీరు రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది డయాబెటిస్ ఉన్నవారికి చాలా మంచిది. ధనియాలు ఇన్సులిన్ ఉత్పత్తిని పెంచడానికి సహాయపడతాయి, దీని వలన రక్తంలో చక్కెర స్థాయి నియంత్రణలో ఉంటుంది. గుండెకు మంచిది: ధనియాల నీరు గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. ఇది కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది. రక్తపోటును నియంత్రిస్తుంది. ధనియాలలో పొటాషియం ఎక్కువగా ఉంటుంది, ఇది గుండెకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. "కళ్ళు మసకబారటం వెనుక కారణాలు ఇవే... జాగ్రత్త!" చర్మానికి మంచిది: ధనియాల నీరు చర్మానికి కూడా చాలా మంచిది. ఇది చర్మాన్ని తేమగా ఉంచడానికి సహాయపడుతుంది. మొటిమలను నివారిస్తుంది. ధనియాలలో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు ఉంటాయి, ఇవి చర్మ వ్యాధులను నివారించడానికి సహాయపడతాయి. బరువు తగ్గడానికి సహాయపడుతుంది: ధనియాల నీరు బరువు తగ్గడానికి కూడా సహాయపడుతుంది. ఇది జీవక్రియను పెంచుతుంది . కొవ్వును కరిగించడానికి సహాయపడుతుంది. ధనియాలలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది, ఇది కడుపు నిండినట్లు అనిపించేలా చేస్తుంది. దీని వలన మనం తక్కువ ఆహారం తీసుకుంటాము. అంతే కాకుండా ధనియాల నీరు కంటికి కూడా మంచిది. ఇది కంటి చూపును మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఇది జుట్టుకు కూడా మంచిది. ఇది జుట్టును బలంగా , ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. ఒత్తిడిని తగ్గించడానికి కూడా సహాయపడుతుంది."నల్ల మిరియాలతో బరువుకు చెక్.. నమ్మలేని ఆరోగ్య ప్రయోజనాలు!" ధనియాల నీరు ఎలా తయారు చేయాలి: ధనియాల నీరు తయారు చేయడం చాలా సులభం. మీరు ఒక గ్లాసు నీటిలో ఒక చెంచా ధనియాల పొడిని కలపాలి. మీరు కావాలనుకుంటే కొంచెం తేనె కూడా కలుపుకోవచ్చు. ఈ నీటిని ఉదయం ఖాళీ కడుపుతో తాగడం మంచిది. ధనియాల నీరు ఆరోగ్యానికి చాలా మంచిది, కానీ మీరు ఏదైనా ఆరోగ్య సమస్యతో బాధపడుతుంటే, ధనియాల నీరు తాగే ముందు మీ వైద్యుడిని సంప్రదించడం మంచిది.





# సినిమా



## యువ సామ్రాట్ ఇక మరింత జాగ్రత్తగా!



'తండేల్' విజయంతో అక్కినేని ఫ్యామిలీ ఎంతో సంతోషంగా ఉంది. నాగచైతన్య కెరీర్లో ఇలాంటి సోలో సక్సెస్ ఒక్కటి కావాలని ఎంతో కాలం నుంచి అక్కినేని ఫ్యామిలీ, అభిమానులు ఆశిస్తున్నారు. ఆ దాహం 'తండేల్' తీర్చే దిశగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే సినిమా 75కోట్లకు పైగా వసూళ్లను సాధించింది. ఇంకొన్నిరోజుల్లో 100 కోట్ల క్లబ్లో చేరిపోతుంది. దీంతో అక్కినేని కాంపాండ్ లో తొలి సెంచరీ నమోదవుతుంది. అందుకే నాగార్జున సైతం ఎంతో సంతోషంగా ఉన్నారు. .నాగార్జున ఇంకా ఆ రికార్డు సాధించకపోయినా పెద్ద కుమారుడు సాధిస్తున్నాడు అన్న సంతోషం కింగ్ మాటల్లో కనిపిస్తుంది. ఈ విషయంలో అటు దగ్గుబాటి ఫ్యామిలీ కూడా అంతే సంతోషంగా ఉంది. రామానాయుడు మనవడిగా, వెంకటేష్, సురేష్ బాబు మేనల్లుడిగా చైతన్య సక్సెస్ విషయంలో వాళ్లు ఎంతో సంతోషంగా ఉన్నారు. అక్కినేని అభిమానుల ఆనందానికైతే అవదుల్లేవ్. అయితే ఇలాంటి భారీ విజయం నేపథ్యంలో నాగచైతన్య మరింత జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. తదుపరి ఏ డైరెక్టర్ తో పనిచేసినా ఎలాంటి కథలో నటించినా అది పాన్ ఇండియాలో సంచలనం అయ్యేలా ఉండాలి. ఎందుకంటే? తండేల్ తో చైతన్య పాన్ ఇండియా మార్కెట్ లోకి అడుగు పెట్టాడు. ఆ సక్సెస్ ని బ్యాలెన్స్ చేస్తూ సినిమాలు చేయాలి. ఇదంత సులభం కాదు. స్టోరీల విషయంలో చాలా సెలక్టివ్ గా ఉండాలి. డైరెక్టర్ల విషయంలో మరింత మెరుగ్గా ఉండాలి. ప్రతిభావంతుల్ని వెతికి పట్టుకోవాలి. అప్పుడే చైతన్య పాన్ ఇండియాలో తన మార్కెట్ ని కాపాడుకోగలడు. వైఫల్యాలు ఎదురైతే పరిస్థితి ఎలా ఉంటుందన్నది నాగచైతన్య ఇప్పటికే చాలా అనుభవం ఉంది. ఇప్పటికే చైతన్యతో మరో సినిమా చేస్తానని చందు మొండేటి ప్రకటించాడు. ఏఎన్నార్ నటించిన 'తెనాలి రామకృష్ణ' చిత్రాన్ని ఇప్పటి జనరేషన్ కి తగ్గట్టు తీస్తానంటున్నాడు. ఐడియా బాగానే ఉంది. కానీ ఎగ్జిక్యూషన్ అన్నది అంతే ఇంపార్టెంట్.

## చీరలో చూసి ఇంట్లో వాళ్లు వెక్కిరించేవాళ్లు




టాలీవుడ్ లో టాలెంటెడ్ హీరోగా తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు మాస్ కా దాస్ విశ్వక్ సేన్. తను హీరోగా నటించిన లైలా సినిమా మరో రెండ్రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానున్న సందర్భంగా ప్రమోషన్స్ లో భాగంగా మీడియా ముందుకొచ్చిన విశ్వక్, లైలా గురించి కొన్ని ఆసక్తికర విషయాలను వెల్లడించాడు. ఆర్టిస్ట్ గా ప్రతీ నటుడికీ కొన్ని పాత్రలు చేయాలనుంటుందని, ఆడియన్స్ కొత్త కథలను, కొత్త టాలెంట్ ను ఎంకరేజ్ చేస్తున్నారని, దానికి తోడు ఈ జానర్ లో సినిమా వచ్చి 20 ఏళ్లు దాటిపోతుందని ఈ జనరేషన్ లో ఓ హీరో లేడీ గెటప్ వేయడం జరగలేదని, ఆ లోటును తీర్చడానికే లైలా సినిమా చేశానని విశ్వక్ తెలిపాడు. లేడీ గెటప్ లోకి మారడానికి రోజూ రెండున్నర గంటల టైమ్ పట్టేదని, తన టీమ్ నుంచి మేకప్ ఆర్టిస్ట్ వరకు ఎవరూ ఈ విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ కాలేదని, అందుకే లైలా పాత్ర చాలా నేచురల్ గా వచ్చిందని విశ్వక్ తెలిపాడు. లేడీ గెటప్ లో చీర కట్టుకుని, హై హీల్స్ వేసుకుని యాక్షన్ సీన్స్ చేయడం చాలా కష్టమనిపించిందని విశ్వక్ చెప్పాడు. సినిమాలో లైలా పాత్ర ఎక్కువ హైలైట్ అయినప్పటికీ రెండో క్యారెక్టర్ అయిన సోనూ మోడల్ అందరినీ ఎంటర్టైన్ చేస్తుందని, ఫస్టాఫ్ లో సోనూ మోడల్ లైఫ్ స్టైల్ ను చాలా మంది ఎంజాయ్ చేస్తారని చెప్పాడు. లైలా గెటప్ ను తన ఇంట్లో వాళ్లు చూసి తెగ నవ్వుతూ వెక్కిరించే వాళ్లని, తన అత్త, అమ్మ చీరలు మ్యాచింగ్ చీరలు కట్టుకుని వచ్చి మరీ ఏడిపించేవారని విశ్వక్ అన్నాడు. చరణ్ గురించి కైఫ్ తాను ఏ కథ వినేటప్పుడైనా సీరియస్ మోడ్ లో వింటానని, కానీ ఈ కథ విన్నంతసేపూ నవ్వుకుంటూనే ఉన్నానని చెప్పిన విశ్వక్, ఆ ఎంటర్టైన్మెంట్ ను ఆడియన్స్ కు కూడా అందించాలనే ఈ కథను ఓకే చేసినట్టు తెలిపాడు. లైలా పాత్ర తన కెరీర్లోనే గుర్తుండిపోయే సినిమా అవుతుందని విశ్వక్ ఈ సందర్భంగా చెప్పాడు. లైలా గెటప్ మళ్లీ వెయ్యాలనిపిస్తుందని, సినిమాలో సీక్వెల్ కు సంబంధించిన మంచి క్లిఫ్ హ్యాంగ్ర్ సీన్ ఉందని, సినిమాకు మంచి రెస్పాన్స్ వస్తే సెకండ్ వీక్ లో దాన్ని యాడ్ చేస్తామని చెప్పాడు విశ్వక్. లైలా క్యారెక్టర్ ను తాను చేయగలనని నిర్మాత సాహు ఎంతో నమ్మాడని, బడ్జెట్ గురించి ఏ విషయంలో రాజీ పడకుండా ఖర్చు పెట్టాడని, ఫ్యూచర్ లో కూడా తమ జర్నీ ఇలాగే కొనసాగుతుందని విశ్వక్ చెప్పాడు

## 'అక్కినేని' వేదన అర్థమైందా?

అక్కినేని నాగార్జున స్టేజ్ మీద ఉంటే అస్సలు నాటకీయత ఉండదు. ఆయన ఎమోషనల్ అవ్వడం అరుదు. చాలా జాలీగా కనిపిస్తారు. సరదాగా మాట్లాడుతుంటారు. కానీ నిన్నటి 'తండేల్' ప్రి రిలీజ్ ఈవెంట్లో మాత్రం నాగ్‌లోని ఎమోషనల్ కోణం బయటికి వచ్చింది. మరీ కన్నీళ్లు పెట్టేసుకుని నాటకీయంగా ఏమీ ప్రవర్తించలేదు కానీ.. ఆయన కొంత కాలంగా ఎంత బాధను అనుభవించారు, ఇప్పుడెంత సంతోషంగా ఉన్నారు అన్నది మాత్రం తన ప్రసంగంలో బయటపడిపోయింది. 'తండేల్' ఫలితం చైతూ కంటే నాగార్జునకు అమితానందాన్నిచ్చిన విషయం స్పష్టంగా అర్థమైపోయింది. దర్శకుడు చందూ మొండేటికి.. నిర్మాతలు అల్లు అరవింద్, బన్నీ వాసు గురించి మాట్లాడిన తీరులో నాగ్ కృతజ్ఞతాభావం కొట్టొచ్చినట్లు కనపడింది. ఈ రోజుల్లో ఒక మంచి సినిమా తీసి హిట్టు కొట్టడం ఎంత కష్టమో నాగ్ చాలా బలంగా చెప్పారు. తన కొడుకు ముఖంలో మళ్లీ ఆనందం చూడడం గురించి.. 'తండేల్' రిలీజ్ రోజు వచ్చిన స్పందన గురించి నాగ్ మాట్లాడిన మాటలు గుండె లోతుల్లోంచి వచ్చినట్లు కనిపించాయి. కష్ట కాలంలో తమకు తోడుగా నిలిచి.. ఇప్పుడు 'తండేల్' ఫలితంతో అమితానందంలో ఉన్న అక్కినేని అభిమానుల గురించి కూడా నాగ్ హృదయపూర్వకంగా మాట్లాడారు. గత కొన్నేళ్ల నుంచి ఆశించిన హిట్లు లేక ఇటు అక్కినేని హీరోలు, అటు అక్కినేని అభిమానులు ఎంత వేదనకు గురయ్యారో నాగ్ మాటలతో స్పష్టంగా అర్థమైంది. చైతూకేమో థాంక్యూ, కస్టడీ లాంటి డిజాస్టర్లు పడితే.. అఖిల్ 'ఏజెంట్'తో దారుణమైన అనుభవాన్ని ఎదుర్కొన్నాడు. నాగ్ సైతం 'వైల్డ్ డాగ్', 'ఘోస్ట్' చిత్రాలతో కంగు తిన్నాడు. ఓవైపు వేరే పెద్ద ఫ్యామిలీస్‌కు చెందిన హీరోలు ఘనవిజయాలు అందుకుంటూ.. మార్కెట్ ఇంకా ఇంకా పెంచుకుంటూ పోతుంటే.. అక్కినేని వారి మార్కెట్ మాత్రం అంతకంతకూ కరిగిపోతూ లెగసీనే ప్రమాదంలో పడే పరిస్థితి కనిపించింది. ఇలాంటి టైంలో 'తండేల్' రూపంలో ఓ మంచి విజయం దక్కడం ఇటు అక్కినేని ఫ్యామిలీకి, అటు అభిమానులు గొప్ప ఉపశమనం. అదే నాగ్ మాటల్లో ప్రతిబింబించింది. ఈ వేడుక చివర్లో నాగ్ అన్నట్లు 'తండేల్' ఇచ్చిన ఉత్సాహంలో ఇక నుంచి అక్కినేని వారు వరుస హిట్లు డెలివర్ చేస్తారేమో చూడాలి.





## హ్యాపీ హగ్ డే 2025.. కౌగిలింతకు అర్థం చెప్పిన స్టార్ కపుల్స్

ఒక సాధారణ కౌగిలింత.. ఓదార్పునిచ్చే ఆప్యాయత, ప్రేమను చూపించడానికి వాలెంటైన్స్ వీక్‌లో కీలకం. ప్రేమ, సంరక్షణ, మద్దతు, భద్రత లాంటి భావాలు నిశ్శబ్దంగా కౌగిలింతల ద్వారా భాగస్వాముల్లో ఒకరినుంచి ఒకరికి అందుతాయి. ఈ రోజు ప్రేమ, సానుకూలతను అందరిలోకి ప్రసరింపజేయాలి. ముఖ్యంగా ప్రేమికులు తమ భాగస్వామికి శృంగారభరితమైన కౌగిలింత ఇవ్వొచ్చు. కుటుంబ సభ్యునికి దార్పునిచ్చే కౌగిలింత.. స్నేహితుడికి వామ్ హగ్ ను ఇచ్చే రోజు ఇది. ఫిబ్రవరి 12- హగ్ డే ప్రత్యేకత ఏమిటీ? అంటే...దీనికి సమాధానం ఇది. అనేది భావోద్వేగానికి సంబంధించిన చర్య. ఒక అధ్యయనాల ప్రకారం.. హగ్ చేసుకోవడం వల్ల ఆక్సిటోసిన్ విడుదల అవుతుంది. దీనిని లవ్ హార్మోన్ అని కూడా పిలుస్తారు. ఇది ఒత్తిడిని తగ్గిస్తుంది.. రక్తపోటును తగ్గిస్తుంది.. ఒకరికోసం ఒకరు అనే భావన వెయ్యి ఏనుగుల బలాన్ని అందిస్తుంది. ఒక సాధారణ హగ్ ఒకరి మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది, ఒంటరితనాన్ని తొలగిస్తుంది. సంబంధాలను బలపరుస్తుంది. 2025 హగ్ డే నాడు సెలబ్రిటీ కపుల్స్ హగ్ చర్చగా మారింది. రణబీర్ కపూర్ - ఆలియా భట్ జంట తమ కుమార్తె రాహా కపూర్ తో కలిసి ఇదిగో ఇలా ఒక చెట్టుకు హగ్ ఇచ్చిన ఈ ఫోటోగ్రాఫ్ చూడగానే, 'హగ్ డే' ప్రత్యేకత ఏమిటో అర్థం చేసుకోవచ్చు. నిజంగా ఇది అరుదైన ఆప్యాయతతో కూడుకున్న స్పర్శ. "మీ జాబితాలోని రెండవ వ్యక్తితో షేర్ చేసుకోండి -అందరికీ హ్యాపీ హగ్ డే!" అంటూ ఆ కుటుంబం విషెస్ తెలిపింది. విక్కీ కౌశల్- కత్రిన కైఫ్, సిద్ధార్థ్ మల్హోత్రా- కియరా అద్వాణీ, రణవీర్ సింగ్ - దీపిక పదుకొనే జంటలు ఇలా వెచ్చని కౌగిలింతతో హగ్ డే -2025 కి ప్రత్యేకతను ఆపాదించారు. ఒక వెచ్చని కౌగిలి చాలా ప్రశాంతతను, హాయిని ఇస్తుందని ఈ జంటలు చెప్పకనే చెబుతున్నారు. ఘాఢమైన రొమాన్స్ లో కౌగిలి పాత్రను కూడా వారి నులివెచ్చని హగ్ రివీల్ చేస్తోంది.



# కర్నూలు జిల్లాగ్రామాలకు ప్రగతి కళ!....

### కర్నూలు జిల్లాలో రూ.131.28 కోట్లతో గోకులాలు, ఫారం పాండ్లు, ఉద్యాన తోటల పెంపకం, సిసి రోడ్ల నిర్మాణం

### రైతుల జీవన ప్రమాణాలు మరియు నికర ఆదాయ మార్గాల పెంపుదల కార్యక్రమాల అమలు



కర్నూలు(విజయ సారథి):పల్లె సీమల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అడుగులు ముందుకు వేస్తోంది. పల్లెలకు పూర్వ వైభవం తీసుకురావాలనే ఆలోచనతో కూటమి సర్కార్... 'పల్లె పండుగ' పేరుతో రాష్ట్రంలో నూతన కార్యక్రమాన్ని చేపట్టి గ్రామాల అభివృద్ధికి ఒక కీలక ముందడుగు వేసింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు 2024 ఆగస్టు 23 న కర్నూలు జిల్లాలోని 484 పంచాయతీలలో గ్రామ సభలు నిర్వహించి పల్లె సీమలలో గోకులాలు, ఉద్యాన పండ్ల తోటల పెంపకం, ఫారం పాండ్లు, సిసి రోడ్ల నిర్మాణాల పనులు చేపట్టాలని నిర్ణయించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఉపాధి హామీ పథకం ద్వారా కర్నూలు జిల్లాలో రూ.131.28 కోట్లతో గోకులాలు, ఫారం పాండ్లు, ఉద్యాన పండ్ల తోటల పెంపకం, సిసి రోడ్ల నిర్మాణం చేపట్టడానికి జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా శరవేగంగా పరిపాలనపరమైన అనుమతులు మంజూరు చేశారు. ఈ మేరకు గ్రామాలలో సుస్థిర ఆస్తుల కల్పన నిమిత్తం విస్తృతంగా పనుల అమలుకు జిల్లా యంత్రాంగాన్ని వేగవంతం చేశారు. డ్వామా మరియు పంచాయతీరాజ్ శాఖలను సమన్వయపరిచి గ్రామీణ ప్రాంతంలో రైతుల జీవన ప్రమాణాలు మరియు నికర ఆదాయ మార్గాల పెంపుదల కార్యక్రమాల అమలును ముమ్మరం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో గోకులాలు, ఫారం పాండ్లు, పండ్ల తోటల పెంపకం, సీసీ రోడ్ల నిర్మాణం పనులను ప్రభుత్వం చేపట్టడంతో రైతులు, ప్రజల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. పాడి రైతుల కోసం గోకులాలురాష్ట్ర ప్రభుత్వం పాడి రైతుల ప్రయోజనార్థం గోకులం నిర్మాణాలను చేపట్టింది.. జిల్లాలో సన్న, చిన్నకారు రైతులు తమ స్థలం అనుకూలతను బట్టి గోకులం నిర్మాణానికి రెండు పశువులు ఉన్నవారికి యూనిట్ ధర రూ.1.15 లక్షలు, నాలుగు పశువులు కలిగిన వారికి రూ.1.85 లక్షలు, ఆరు పశువులు కలిగిన వారికి రూ.2.30 లక్షలు ఉపాధి మెటీరియల్ నిధులు మంజూరు చేశారు. ఇందులో కేవలం రైతులు 10 శాతం భరించగా, మిగిలిన 90 శాతం ఉపాధి నిధుల నుంచి మంజూరు చేశారు. అదేవిధంగా 20 గొర్రెలు/మేకలకు షెడ్లు వేసుకునే వారికి యూనిట్ ధర రూ.1.30 లక్షలు, 50 గొర్రెలు/మేకలు కలిగిన వారికి రూ.2.30లక్షలు, అలాగే కోళ్ల ఫారాలకు 100 కోళ్లు పెట్టుకున్న వారికి షెడ్డు నిర్మాణానికి ఒక యూనిట్ కు రూ.87 వేలు, 200 కోళ్లు ఉన్నవారికి రూ.1.32 లక్షలు మంజూరు చేశారు. మేకలు, గొర్రెలు, కోళ్ల పెంపకం దారులకు 70 శాతం రాయితీతో ఉపాధి నిధులను మంజూరు చేశారు. జిల్లాలో మొత్తంగా 1020 షెడ్ల నిర్మాణానికి రూ.21.92 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి.. ఇప్పటికే 605 షెడ్లు నిర్మాణం పూర్తికాగా... మిగిలినవి తుది దశలో ఉన్నవి. ఫారం పాండ్లు, ఉద్యాన తోటల పెంపకంఅలాగే జిల్లాలో రూ.4.5 కోట్ల అంచనాతో 1252 ఫారం పాండ్లు మంజూరు కాగా... 274 పనులు చేపట్టి ఇప్పటికే 53 పనులను పూర్తి చేశారు. మిగిలినవి పురోగతిలో ఉన్నాయి. సన్న చిన్న కారు రైతుల సుస్థిర అభివృద్ధి కోసం రూ.37.36 కోట్ల అంచనాతో 4152 ఎకరాలలో 100 శాతం రాయితీతో మామిడి, సపోటా, చీని, నిమ్మ తదితర పండ్ల తోటల పెంపకం పనులు చేపట్టి పూర్తి చేయడం జరిగింది. పల్లె పండుగ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ ద్వారా ఉపాధి హామీ నిధులతో రూ.67.58 కోట్లతో గ్రామాలలో సిమెంట్ రహదారులు, బీటి రహదారులు, డబ్ల్యూబిఎం రహదారులు, ప్రహరీ గోడల నిర్మాణం తదితర పనులకు సంబంధించి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 830 పనులలో... 790 పనులు పూర్తి చేయడం జరిగింది. మిగిలిన పనులు త్వరలో పూర్తి కానున్నాయి. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాభివృద్ధిజిల్లాలో గ్రామాభివృద్ధికి తోడ్పడే పనులను ఉపాధి హామీ పథకం ద్వారా అమలు చేయడం జరుగుతోంది..గోకులం నిర్మాణాలు, ఫారం పాండ్స్, ఉద్యాన తోటల పెంపకం,సీసీ రోడ్లు తదితర పనులను చేపట్టడం జరుగుతోంది..ఉపాధి హామీ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో పనుల కల్పన ద్వారా ఇప్పటి వరకు వేతనాల రూపంలో రూ.211 కోట్లు, మెటీరియల్ కాంపోనెంట్ కింద రూ.73 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాలలో రోడ్ల నిర్మాణంతో పాటు రైతుల నికర ఆదాయ మార్గాల పెంపుదల దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.మినీ గోకులం పాడి రైతులకు వరం గా. మహబూబ్ బాషా, తడకనపల్లి గ్రామం, కల్లూరు మండలం, కర్నూలు మా సొంత స్థలంలో 6 పశువులకు మినీ గోకులం నిర్మించుకున్నా..యూనిట్ విలువ 2,30,000 కాగా, ఉపాధి హామీ పథకం కింద 90% సబ్సిడీతో 2,07,000 రూపాయలు మంజూరు చేశారు..23,000 రూపాయలు రైతు వాటా కింద జమచేసి మినీ గోకులం నిర్మాణం పూర్తి చేశాను..ఇంతకుముందు నా వద్ద ఉన్న గేదెలు మరియు ఆవులన్నీ కూడా చెట్టు కింద ఖాళీ స్థలంలో కట్టివేసేవాడిని అవి ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ ఇబ్బంది పడుతూ ఉండేవి..వాటి ఆరోగ్యం పాడైపోతూ ఉండేది. అంతేకాకుండా పాల దిగుబడి కూడా తక్కువగా ఉండేది. ఇప్పుడు మినీ గోకులం నిర్మాణం పూర్తయిన తర్వాత పశువులు పరిశుభ్రమైన మరియు ప్రశాంతమైన వాతావరణంలో ఉండడం వల్ల ఆరోగ్యంగా ఉండడమే కాకుండా పాల దిగుబడి కూడా సుమారుగా ఒక్కొక్క పశువు కి రెండు లీటర్ల చొప్పున పెరిగినాయి, అలాగే పశువులు పాము కాటుకి గురికాకుండా మరియు క్రిమి కీటకాల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉన్నాయి. మినీ గోకులంలో నీటి తొట్లు ఏర్పాటు చేసినందువల్ల అవి పుష్కలంగా నీరు తాగుతూ ఆహారం బాగా తీసుకుంటూ ఆరోగ్యంగా ఉన్నాయి. అలాగే మినీ గోకులంలో ఫ్యాన్లు ఏర్పాటు చేయడం వల్ల దోమలు మరియు ఈగల బెడద తప్పి పశువుల ఆరోగ్యంగా ఉన్నాయి. అలాగే పశువులు పోసిన మూత్రము, పశువులను కడిగిన నీరు అంతా కూడా గోకులం షెడ్ లోని కాలువల ద్వారా



వెంటనే బయటికి పోవడం వల్ల షెడ్ లో తేమ లేకుండా పొడిగా ఉండి శుభ్రంగా ఉంటున్నాయి దాని వలన పొదుగు వాపు వ్యాధి రావడం కూడా తగ్గింది.నా పశువులకు ఇంత మేలు చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ మరియు ఉపాధి హామీ పథకం వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.చాకలి సుంకన్న, రైతు, పొట్లపాడు గ్రామం, దేవనకొండ మండలం, కర్నూలు జిల్లా.మాకు ఉన్న మూడు ఎకరాలలో ఉపాధి హామీ పథకం ద్వారా మామిడి పండ్ల మొక్కలు నాటడానికి గుంతలు తీయించారు, అనంతరం ప్రభుత్వం వారే మొక్కలను, మొక్కలకు అవసరమైన ఎరువులను, సరఫరా చేశారు, మా పొలమును దున్నుకోవటానికి ఎకరా కు 1000 రూపాయల చొప్పున నగదును కూడా ఇచ్చారు.. చాలా సంతోషంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు చాకలి సుంకన్న.కూటమి ప్రభుత్వంలో గ్రామాలలో సిసి రోడ్లుగ్రామాలలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాలలోని రహదారులను నిర్మించి గ్రామాలను అందంగా తీర్చిదిద్దుతున్నారు..మా గ్రామంలో బోయ మద్దిలేటి ఇంటి నుండి మసీదు వరకు సిసి రోడ్ ను నిర్మించారు..రోడ్ వేయడం వలన చాలా సౌకర్యంగా ఉందని ఓర్వకల్లు మండల కేంద్రానికి చెందిన రఘురాముడు, సుబ్బరాయుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించారు.

## ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో అవసరమైన మరమ్మత్తుల నిధులకు సంబంధించిన అంచనాలు శనివారం లోపు పంపండి: జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్

తిరుపతి(విజయ సారథి):వసతి గృహాల మరమ్మత్తులకు సంబంధించిన అంచనాల ప్రతిపాదనలు శనివారం లోపు పూర్తి స్థాయిలో పంపాలని, శాఖాపరమైన నిధులకు అదనంగా అవసరమైన నిధులను సిఎస్ఆర్, డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్, ఎంపీ లాడ్స్ తదితర వాటిని వినియోగిస్తున్నామని, అవసరమైన మరమ్మత్తుల మేరకు అంచనాలు తయారు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ ఆదేశించారు.గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్ నుండి సాంఘిక సంక్షేమ, బీసీ సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో, అలాగే మహాత్మా జ్యోతీ రావు పూలే, డా.బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల సమన్వయ కర్తలతో, ఇంజినీరింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ సమీక్షా సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో కనీస అవసర మరమ్మత్తులను త్వరితగతిన సంబంధిత శాఖ అధిపతులు గుర్తించి వాటికి అవసరమైన నిధులకు సంబంధించిన అంచనాలను సిద్ధం చేసి రానున్న శనివారం నాటికి పరిపాలన అనుమతులకు సమర్పించాలని ఆదేశించారు. శాఖాపరమైన నిధులకు అదనంగా అవసరమైన నిధులను పలు మార్గాల ద్వారా సిఎస్ఆర్, ఎంపీ లాడ్స్, డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ ( డిఎంఎఫ్) సమీకరించి మరమ్మత్తులు చేపడుతున్నామని, అవసరమైన మరమ్మత్తులు మరుగుదొడ్లు రిపేరీ, రన్నింగ్ వాటర్ ఉండేలా ఏర్పాటు, ప్రతి కొళాయికి ట్యాప్ ఉండేలా, ట్యూబ్ లైట్లు ఏర్పాటు, ఎలక్ట్రికల్ వైరింగ్, ఎల్ఈడి బల్బుల ఏర్పాటు, కిటికీలకు దోమల మెష్, అన్ని గదులకు తలుపులు, గదులలో లీకేజ్ లేకుండా మరమ్మత్తులు, ఫ్లోరింగ్ మరమ్మత్తులు, ఆర్వో త్రాగు నీటి ప్లాంట్ వంటి ఏర్పాటుకు అంచనాల ప్రతిపాదనలు పూర్తి స్థాయిలో ఉండాలని సూచించారు. సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ మరమ్మతుల కొరకు ంఖఇచిఎఆఅ ఇంజనీరింగ్ అధికారులు నిధులను సకాలంలో సద్వినియోగం చేసి పనులు నాణ్యతగా చేపట్టాలని, ఏదైనా పొరపాట్లు చేస్తే తీవ్రమైన చర్యలు ఉంటాయని అధికారులను హెచ్చరించారు. మరుసటి సమీక్ష సోమవారం నాడు ఉంటుందని కలెక్టర్ తెలిపారు.ఈ టెలికాన్ఫరెన్స్ నందు జిల్లా సాంఘిక సంక్షేమ మరియు సాధికార అధికారి విక్రమ్ కుమార్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏపీ ఈడబ్ల్యుఐడీసీ బాల సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి చంద్రశేఖర్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సూర్యనారాయణ, మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల జిల్లా సమన్వయకర్త రేష్మ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల జిల్లా సమన్వయకర్త గీత, సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇనుముల శంకరయ్య భౌతికకాయానికి నివాళులర్పించిన నాయకులు

మంథని,మంథని మాజీ ఉపసర్పంచ్, ప్రముఖ హైకోర్టు న్యాయవాది ఇనుముల సతీష్ తండ్రి అటవీ శాఖ విశ్రాంత ఉద్యోగి ఇనుముల శంకరయ్య బుధవారం అకాల మృతి చెందారు. శంకరయ్య మృతి పట్ల పలువురు తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంథని పట్టణంలోని భగత్ నగర్ లో గల వారి నివాసానికి పుర ప్రముఖులు, రాజకీయ నాయకులు, బంధుమిత్రులు వెళ్లి అయిన భౌతిక కాయానికి నివాళులర్పించారు. మంథని తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ పెండ్రు రమా, మంథని మాజీ సర్పంచ్ ఓడ్నాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు పోలు శివ, మంథని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు అజీమ్ ఖాన్, ఆకుల కిరణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్రు సురేష్ రెడ్డి,వికే రవి, నక్క నాగేంద్ర, కొట్టే రమేష్, జిల్లా ఆర్టిఏ మెంబర్ మంతెన సురేష్, కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోటికార్ కిషన్ జీ, విద్యార్థి నాయకులు బెజ్జంకి డిగంబర్, సిఐటియు నాయకుడు బూడిద గణేష్ లు ఇనుముల సతీష్ ఇంటికి వెళ్లి వారి తండ్రి శంకరయ్య మృతదేహానికి నివాళులర్పించి ఇనుముల సతీష్ ను ఓదార్చారు. 35 సంవత్సరాల పాటు అటవీ శాఖ లో ఉద్యోగిగా పని చేసి పదవి విరమణ పొందిన తర్వాత అందరికీ తలలో నాలికలాగా మెదిగిన శంకరయ్య అకాల మృతి అందరికి తీరనిలోటు అన్నారు.

## రంజాన్ మాసంలో ఉద్యోగులకు గంట ముందస్తు అనుమతి

### మార్చి 2 నుంచి 30 తేదీ వరకు అనుమతి

### సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన మైనారిటీ మంత్రి ఫరూక్



నంద్యాల జిల్లా 12-02-2025,రంజాన్ పవిత్ర మాసంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేసే ముస్లిం ఉద్యోగులందరూ సాయంత్రం పనివేళల ముగింపు కంటే ఒక గంట సమయం ముందుగానే బయటకు వెళ్లేందుకు అనుమతులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. అమరావతిలో ప్రభుత్వ నిర్ణయాన్ని వెల్లడిస్తూ గంట సమయం ముందస్తు అనుమతి విషయాన్ని బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయులు, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సిబ్బంది, గ్రామ వార్డు సచివాలయాలతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహించే ముస్లిం ఉద్యోగులందరికీ గంట సమయం ముందుగానే బయటకు వెళ్లేందుకు అనుమతించడం జరుగుతుందని పేర్కొన్నారు. రంజాన్ పవిత్ర మాసంలో మార్చి 2వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ఇస్లాం మతాన్ని ఆచరించే అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు వారి కార్యాలయాలు/ పాఠశాలలను ఒక గంట సమయం ముందుగానే వీడడానికి అనుమతులను మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని మంత్రి వెల్లడించారు. ఈ మేరకు సంబంధిత అన్ని ప్రభుత్వ శాఖల విభాగ అధిపతులకు, జిల్లాల కలెక్టర్లకు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులకు అనుగుణంగా మార్గదర్శకాలు అమలు చేయాలని ప్రభుత్వం ఆదేశించినట్లు తెలిపారు. రంజాన్ మాసంలో ఒక గంట ముందుగా ప్రభుత్వ శాఖల్లో పని చేసే ముస్లిం ఉద్యోగులు మతపరమైన ఆచారాలు నిర్వహించుకోవడానికి బయటకు వెళ్లేందుకు అనుమతించే నిర్ణయం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

## బంజారాల జాతిపిత, ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్

### శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వమే అధికారింగా నిర్వహించాలి

### శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి..15 సెలవు దినంగా ప్రకటించాలి

ఆత్మకూరు:-బంజారాల జాతిపిత ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ అని గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జవహర్ నాయక్ అన్నారు.బుధవారం నాడు ఆత్మకూరు పట్టణంలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు ప్రారంభించటం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంజారాల



ఆరాధ్య దైవం జాతిపిత,సేవాలాల్ మహారాజ్ జన్మదినోత్సవాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని, శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి..15 సెలవు దినంగా ప్రకటించాలని, శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ పుట్టుకతోనే సంపూర్ణ జ్ఞానం కలిగిన వాడని,సేవాలాల్ మహారాజ్ బంజారా జాతి వారిని చైతన్య పరచి వారిని మంచి మార్గంలో నడిపి ంచారని,బంజారా జాతి ప్రజల హక్కుల కోసం బ్రిటిష్ వారితో పోరా డారని,బంజారా ప్రజలను ఒక మంచి మార్గంలో నడిపించారని, సత్యవే పలకాలని, అహింసా మార్గంలో నడవాలని అనేక మంచి మాటలు చెప్పారని, ఆయన జయంతిని బంజారా జాతి ప్రజలు ఒక పండుగలాగా జరుపుకుంటారని ఆయన అన్నారు.

## తృణమూల్ నుంచి తిరిగి కాంగ్రెస్‌లో చేరిన ప్రణబ్ ముఖర్జీ కుమారుడు




కోల్‌కతా: దివంగత మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ కుమారుడు, లోక్‌సభ మాజీ ఎంపీ అభిజిత్ ముఖర్జీ తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు. నాలుగేళ్లు తృణమూల్ కాంగ్రెస్‌లో ఉన్న ఆయన బుధవారం పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో ఆ పార్టీ కండువా కప్పుకున్నారు. 'కాంగ్రెస్ వ్యక్తి కాంగ్రెస్‌లోకి తిరిగి వస్తాడు. అది సహజం. కాంగ్రెస్‌ను వీడటం ఒక పొరపాటు. నేను చింతిస్తున్నా' అని అన్నారు.కాగా, ఇంజినీర్ అయిన అభిజిత్ ముఖర్జీ రాజకీయాల్లోకి రాకముందు ప్రధాన కార్పొరేట్ సంస్థల్లో పనిచేశారు. తండ్రి ప్రణబ్ ముఖర్జీ రాష్ట్రపతి అయిన తర్వాత 2012లో బెంగాల్‌లోని జాంగిపూర్ నుంచి ఎంపీగా ఎన్నికయ్యారు. 2014లో బీజేపీ అఖండ విజయం సాధించినప్పుడు కూడా ఆ స్థానాన్ని నిలుపుకున్నారు. అయితే 2019 లోక్‌సభ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన ఖలీలూర్ రెహమాన్ చేతిలో ఆయన ఓడిపోయారు.మరోవైపు 2021 బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ ఘన విజయం సాధించిన తర్వాత అభిజిత్ ముఖర్జీ ఆ పార్టీలో చేరారు. బీజేపీని నిలువరించడం ఒక్క మమతా బెనర్జీకి మాత్రమే సాధ్యమని కితాబు ఇచ్చారు. చాలా కాలం కాంగ్రెస్ పార్టీలో ఉన్న తనకు ప్రాథమిక సభ్యత్వం తప్ప ఏ పదవి లేదా పాత్ర ఇవ్వలేదని ఆరోపించారు. అయితే తృణమూల్‌లో కూడా ఆయనకు ఎలాంటి పదవి దక్కలేదు. దీంతో తిరిగి కాంగ్రెస్ గూటికి చేరుకున్నారు.

## తండ్రీకొడుకులను తగులబెట్టిన కేసులో దోషిగా కాంగ్రెస్ మాజీ ఎంపీ సజ్జన్ కుమార్

న్యూఢిల్లీ: తండ్రీకొడుకులను తగులబెట్టిన కేసులో కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీ సజ్జన్ కుమార్ దోషిగా తేలాడు. ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు ఆయనను దోషి గా తేల్చింది. ఈ నెల 18న ఆయనకు ఏ శిక్ష విధించాలనేది ఖరారు చేయనున్నట్లు కోర్టు తెలిపింది. కేసు తదుపరి విచారణను ఫిబ్రవరి 18కి వాయిదా వేసింది. 1984 నాటి సిక్కు వ్యతిరేక అల్లర్లకు సంబంధించిన ఒక కేసులో సజ్జన్ కుమార్ ఇప్పటికే జీవితఖైదు అనుభవిస్తున్నారు.అదే అల్లర్ల సందర్భంగా 1984 నవంబర్ 1న ఢిల్లీలోని సరస్వతి నగర్‌లో తండ్రీకొడుకులు ఇద్దరినీ తగులబెట్టి సజీవదహనం చేశారు. ఈ కేసులో కూడా నిందితుడిగా ఉన్న సజ్జన్ కుమార్‌ను కోర్టు ఇవాళ దోషిగా తేల్చింది. ఈ మేరకు రౌస్ అవెన్యూ కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి కావేరీ బవేజా ఆదేశాలు జారీచేశారు. సజ్జన్ కుమార్‌ను తీహార్ జైలు నుంచి తీసుకొచ్చి కోర్టులో హాజరుపర్చారు. 1984 నవంబర్ 1న జశ్వంత్ సింగ్, తరుణ్‌దీప్ సింగ్ అనే ఇద్దరు తండ్రీకొడుకులను సజీవదహనం చేసిన కేసులో సజ్జన్ కుమార్ దోషిగా తేలాడు.1984 అక్టోబర్ 31న అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ హత్యకు ప్రతీకారంగా సిక్కుల ఊచకోత జరిగింది. ఈ సందర్భంగా ఢిల్లీలో జశ్వంత్ సింగ్, తరుణ్‌దీప్ సింగ్ ఇంటిపై పలువురు మూకుమ్మడి దాడికి పాల్పడ్డారు. ఇల్లును లూటీ చేశారు. ఆపై ఇంటికి నిప్పుపెట్టారు. ఈ ఘటనలో ఇంట్లోని తండ్రీకొడుకులు ఇద్దరూ సజీవదహనమయ్యారు. ఈ ఘటనపై కోర్టు ఆదేశాలిస్తూ.. ఈ దారుణానికి పాల్పడిన మూకలో సజ్జన్ కుమార్ కేవలం ఒక సభ్యుడిగా మాత్రమే ఉండలేదని, ఆ మూకకు నాయకత్వం వహించాడని వ్యాఖ్యానించింది.

# అనంతపురము జిల్లాలో ఉద్యానవన పంటలను సాగు చేసే విధంగా చర్యలు తీసుకోవాలి

అనంతపురం(విజయ సారథి):అనంతపురము జిల్లాలో ఉద్యానవన పంటలను సాగు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్, వి. ఐ.ఏ.ఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లోవ్యవసాయ, అనుబంధ శాఖలకు సంబంధించి ప్రైమరీ సెక్టార్ పై జిల్లా కలెక్టర్ నెలవారీ సమీక్ష నిర్వహించారు.×- ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని రైతులను ఉద్యానవన పంటలను సాగు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.వ్యవసాయ మరియు అనుబంధ శాఖ అధికారులు తప్పనిసరిగా ప్రతి నెల రెండవ బుధవారం జరిగే ప్రైమరీ సెక్టర్ సమీక్ష సమావేశంలో పాల్గొని వారి వారి డిపార్ట్మెంట్ సంబంధించిన అన్ని కార్యక్రమాలు తెలియజేయ వలసిందిగా ఆదేశించారు.జిల్లాలో కనీస మద్దతు ధరతో కంది పంటను ఎటువంటి సమస్యలు లేకుండా కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా జొన్న పంట, పప్పు సెనగ మరియు వేరుశనగ పంటలను కనీస మద్దతు ధరతో కొనుగోలు కొరకు అనుమతి తీసుకోవాలని సూచించారు. భూసార పరీక్షలు చేసినటువంటి ఫలితాలను తెలియజేసే సాయిల్ హెల్త్ కార్డులను వ్యవసాయ మరియు అనుబంధ శాఖల కార్యక్రమంలో రైతులకు అందజేసి ఎరువుల వాడకంపై అవగాహన కల్పించాలన్నారు. .గ్రామాల్లో ఉన్నతాధికారులు మరియు ప్రజా ప్రతినిధుల పర్యటన సందర్భంలో సాయిల్ హెల్త్ కార్డ్స్ లను వారి చేతుల మీదగా రైతులకు అందించే ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో కౌలు రైతులు గుర్తించి కౌలుదారున్ని హక్కు పత్రం ఇచ్చి వారికి ప్రభుత్వం నుంచి వచ్చేటువంటి పథకాలు అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.అలాగే వారికి నెలలోపు పంట రుణాలను కూడాఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతపురం జిల్లా ఉద్యానవన పంటల సాగుకు అనుకూలమైనది కావున నీటి వసతి కలిగినటువంటి రైతులకు ఉద్యానవన పంటలు సాగు చేసే విధంగా ఉద్యానవన పంట ప్రణాళికలను తయారుచేసి అమలు చేసే విధంగా అధికారులను ఆదేశించారు. అదేవిధంగా దేశంలోని అధిక దిగుబడి మరియు ఆదాయం సాధించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఏపిఎమ్ఐపి ద్వారా రాయితీపై ఇచ్చేటువంటి బిందు సేద్య పరికరాలను ఇంకా ఎక్కువ విస్తీర్ణంలో అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంత హార్టికల్చర్ కాంక్లేవ్ కార్యక్రమం నందు ఎంఓయూలు చేసినటువంటి కంపెనీ మరియు ఆ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి కంపెనీలతో మాట్లాడి జిల్లాలో వారి యొక్క కార్యక్రమాలు అమలయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు.సి ఎం అప్లికేషన్ ద్వారా పంటల మార్కెట్ ధరలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి తక్కువ ధర ఉన్నప్పుడు కనీస మద్దతు ధరతో పంటలు కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పశుసంవర్ధక శాఖ యందు అమలవుతున్న అన్ని రకాల పథకాలను పాడి రైతులకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. ఏపిసిఎన్ఎఫ్ లో ఒక కమిటీని ఏర్పాటు చేసి ప్రతినెల రెండవ బుధవారం లో ప్రైమరీ సెక్టార్ మీటింగ్ జరిగిన తర్వాత కమిటీ

### కనీస మద్దతు ధర తో పంటలను కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలి

### : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్



మీటింగ్ నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ మరియు రెవెన్యూ శాఖలు కలిసి ప్రతి రైతులను రిజిస్ట్రేషన్ చేసి వారికి ప్రత్యేక సంఖ్యను కేటాయించడం జరుగుతుందని,తద్వారా భవిష్యత్తులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలను అమలు చేయడం జరుగుతుందని జిల్లా వ్యవసాయశాఖఅధికారి జిల్లా కలెక్టర్ కు తెలిపారుఈ సందర్భంగా ఉద్యాన శాఖ 2025 డైరీని, ప్లాంట్ డాక్టర్స్ డైరీ 2025ను, ఏపీ అగ్రికల్చర్ ఆఫీసర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, ఫిషరీస్ డిడి శ్రీనివాస్ నాయక్, డిసిఓ అరుణకుమారి, ఏపీ మార్క్ఫెడ్ ఏడి పెన్నేశ్వరి,ఆత్మ పీడీ మద్దిలేటి, సిరికల్చర్, పశుసంవర్ధక శాఖ ఏడి,ఆయా శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల మండలం భీమవరం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ దళిత సమాఖ్య జెండా ఆవిష్కరణ

నంద్యాల(విజయ సారథి): నంద్యాల మండలం భీమవరం గ్రామంలో దళిత సమాఖ్య జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమానికి ఏపీ దళిత సమాఖ్య వ్యవస్థాపకులు, ఏపీ బహుజన సమాఖ్య రాష్ట్ర కోఆర్డినేటర్ కొమ్ము పాలెం



శ్రీనివాస్,ఆంధ్ర ప్రదేశ్ దళిత సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు, కొత్తపల్లి ఎల్లయ్య,బహుజన సమాఖ్య నాయకులు కడప జిల్లా కన్వీనర్, పాగాల ఇనయతుల్లా,ప్రొద్దుటూరు మండలం సునీత, బాలకుమార్ ,నంద్యాల జిల్లా అధ్యక్షులు పి.కృష్ణ,ఉపాధ్యక్షులు గుర్రప్ప, మండల అధ్యక్షులు ప్రేమ్ కుమార్. సంజీవ, పులిరాజు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ దళిత సమాఖ్య ఆధ్వర్యంలో 55 ఎకరాల భూమి కోల్పోయిన వారికి ప్రభుత్వ అధికారులతో చర్చలు జరిపి హక్కులు కల్పించామని ,ఇంకా సాగు చేసుకుంటూ రెవిన్యూ రికార్డు లేని వారిని ప్రభుత్వ అధికారులతో చర్చించి రెవిన్యూ హక్కులు కల్పిస్తామని, కొమ్ము పాలెం తెలియజేశారు. రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి ఎల్లయ్య మాట్లాడుతూ "ఆకలి అస్పృశ్యతలపై పోరాటం ఆత్మగౌరవ హక్కులు అధికారం.". లక్ష్యంగా కులాలకు, మతాలకు, పార్టీలకతీతంగా బహుజనులందరితో ,ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం చేస్తూ, పేదల వైపు నిలిచిందని పేదలు, భూమి లేని వారు , బహుజన దళితులు ఐక్యంగా ఉండాలని సమస్యల పైన గ్రామంలో చర్చించుకోవాలని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో జండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టి అంబేద్కర్ కు పూలమాలవేసి చనిపోయిన కార్యకర్త సోమన్నకు శ్రద్ధాంజలి అనంతరం గ్రామంలో సాగులో ఉన్న వారికి రెవిన్యూ రికార్డులో హక్కులు కల్పించే విధంగా ముందుకు నడవాలని గుర్తు చేస్తూ ,.గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు. గ్రామ అధ్యక్షులుగా పులి రాజు, ఉపాధ్యక్షులుగా నాగరాజు, కార్యదర్శిగా చాకలి పెద్ద వెంకటేశ్వర్లు, ఉప కార్యదర్శిగా పుల్లమ్మ కార్యవర్గ సభ్యులుగా పౌలయ్య ,రవికుమార్, శివుడు ఎన్నికయ్యారు.

# శ్రీ మఠంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



మంత్రాలయం(విజయ సారథి): శ్రీ రాఘవేంద్ర స్వామి ని దర్శించుకునేందుకు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సార్ గారు బుధవారం మంత్రాలయం వచ్చారు. వీరు ముందుగా గ్రామదేవత మంచాలమ్మ శ్రీ రాఘవేంద్ర స్వామి మూలబృందావనంకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అంతకు ముందు వీరికి శ్రీ మఠం అసిస్టెంట్ మేనేజర్ ఐపీ నరసింహ మూర్తి స్వామి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈయనతో పాటు ఎమ్మిగనూరు డిఎస్పీ ఉపేంద్ర బాబు, మంత్రాలయం ఎస్ఐ శివాంజల్, ఎస్బి ఎస్ఐ వేణు గోపాల్ రాజ్, హెడ్ కానిస్టేబుల్ రాఘవేంద్ర తదితరులు ఉన్నారు

# ఏఈ మల్లయ్య పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలి

మంత్రాలయం(విజయ సారథి):మంత్రాలయం మండలం చిలకలడోణ బూదూరు గ్రామంలో ఏఈ మల్లయ్య మరియు కాంట్రాక్టర్ రఘు పై చర్యలు తీసుకోవలని జాయింట్ కలెక్టర్ కి తెలిపారు.సీ సీ రోడ్లు పూర్తి చేయకుండగా సగం వేసి సగం మధ్యలో వదిలేయడం జరిగింది ఎందువలన అని ప్రశ్నిస్తే నీవు ఎవరికీ చెప్పుకుంటావో చెప్పుకో మేము రోడ్డు వేసేది ఇంతే అంటూ సమాధానం దాటి వేస్తున్నాడు. అందువలన సబ్ కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు.చిలకబడోణ గ్రామంలో సీసీ రోడ్డు వేసినటువంటి కాంట్రాక్ట్ యాజమాన్యం బిల్లును తక్షణమే నిలిపి నివేయాలని అలాగే వారి లైసెన్స్ రద్దు పరచి వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవలని విన్నవించుకున్నారు. అలాగే చిలకలడోన గ్రామంలో ఉండే మూడు సీసీ రోడ్లు పెండింగ్లో ఉన్నాయి. వాటిని కూడా పూర్తి చేయాలని వివరించడం జరిగింది. చిలకలడోణ గ్రామంలో సీసీ రోడ్లు లేనందువలన నానా అవస్థలు పడుతున్నారు మరియు వర్ష కాలంలో నీరు చేరి మురికి గుంతలుగా మారి అక్కడ వుండే ప్రజలు అనారోగ్య పాలవుతున్నారు. చిలకలడోన గ్రామంలో సీసీ రోడ్డు నాణ్యత అధికారులు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ గారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు యాకోబు తదితరులు పాల్గొన్నారు



# బీసీలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయాలి

### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పి మురళీకృష్ణ




కర్నూలు(విజయ సారథి):ఎన్నికల ముందు బీసీలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కోడుమూరు మాజీ ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మాజీ సభ్యులు, పి మురళి కృష్ణ గారు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో డిసిసి అధ్యక్షులు మురళీకృష్ణ గారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గెలిచి ఆరు నెలలు గడిచిన 143 బీసీ కులాలు ఉన్నాయని ఏ ఒక్క కులానికి న్యాయం జరగలేదని బీసీలకు అన్యాయమే జరిగిందని కూటమి ప్రభుత్వం గెలిచాక బీసీ డిక్లరేషన్ ఇచ్చిన హామీలు ఏవి అమలు చేయలేదని కూటమి ప్రభుత్వం దివ్యాంగులను, వృద్ధులను, పెన్షన్ల రీవెరిఫికేషన్ పేరుతో ప్రభుత్వ ఆసుపత్రి చుట్టూ ఉదయం, సాయంత్రం తిప్పుతున్నారని గత 20, 30 సంవత్సరాలుగా ఉన్న పెన్షన్లను రివెరిఫికేషన్ పేరుతో ఇబ్బందులు పెడుతున్నారని గత టిడిపి ప్రభుత్వంలో ఇచ్చిన పెన్షన్లను రీ వెరిఫికేషన్ చేయడం ఏంటని ప్రశ్నించారు. గతంలో డాక్టర్లు పరీక్షలు చేసే సర్టిఫికెట్ ఇచ్చి ఉంటారని మరి వారిని ప్రభుత్వ ఆసుపత్రికి పిలిచి ఇబ్బందులకు గురి చేయవద్దని చంద్రబాబు నాయుడు గారికి విజ్ఞప్తి చేశారు. బీసీలకు 50 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి నెలకు 4000 రూపాయలు పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చారని, బీసీల కోసం ప్రత్యేక చట్టం బీసీ కార్పొరేషన్ ద్వారా ఐదు సంవత్సరాలలో లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తామని హామీ ఇచ్చారని బీసీలకు రాజకీయ ప్రాధాన్యత నామినేట్ పదవులలో 34 శాతం రిజర్వేషన్ అన్నారని చట్టసభలకు బీసీలకు 33 శాతం రిజర్వేషన్ కోసం తీర్మానం చేసి కేంద్రానికి పంపుతామన్నారు. తక్కువ జనాభాతో ఎన్నికల్లో పోటీ చేయలేని వర్గాలకు నామినేషన్ల ద్వారా రాజకీయ భాగస్వామ్యం కల్పిస్తామని బీసీల ఆర్థిక అభివృద్ధి ఉపాధి ప్రోత్సాహకాలు పునరుద్ధరిస్తామని దామాషా పద్ధతిలో కార్పొరేషన్లకు నిధులు కేటాయించి స్వయం ఉపాధికి ఐదేళ్లలో పదివేల కోట్ల రూపాయలు వ్యయం చేస్తామన్నారు. 5000 కోట్లతో ఆదరణ పథకాన్ని పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారని యాదవులకు, కురుబలకు అత్యాధునిక ప్రమాణాలతో గొర్రెల పెంపకం యూనిట్ల స్థాపనకు రాయితీలు, గొర్రెలు, మేకల పెంపకం యూనిట్లకు చేయూత ఇస్తామన్నారు. చేనేత ఉత్పత్తులపై రియంబర్స్ చేస్తామని, పవర్లూమ్ లకు 500 యూనిట్లకు, హ్యాండ్ లూమ్ లకు 200 యూనిట్లకు ఉచిత విద్యుత్ దేవాలయాలలో పనిచేసే నాయి బ్రాహ్మణులకు 25 వేల వేతనం, షాపులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు అన్నారని అవి ఎక్కడ అమలు కావడం లేదని మోసపూరిత వాగ్దానాలు చేసినట్లయితే పెద్ద ఎత్తున కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రజల పక్షాన నిలబడి నిరసన చేస్తామని, ఎన్నికల ముందు వాగ్దానాలు చేసి కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చి ఆరు నెలలు గడిచిందని ఈ ఆరు నెలలు ఏమి చేయలేదని రాబోయే రోజుల్లో బీసీలకు అన్యాయం చేయకుండా న్యాయం చేయాలని మురళీకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు మాట్లాడుతూ బీసీలకు ఎన్నో పథకాలు ఇస్తామని ఎన్నికల ముందు ఎన్నో వాగ్దానాలు చేసిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్ పవన్ కళ్యాణ్ ఎన్నికల ముందు మా ప్రభుత్వం వస్తే సంవత్సరానికి జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ఫిబ్రవరి వచ్చిందని కానీ విడుదల చేయలేదని బీసీ మహిళలకు 3 లక్షల నుండి పది లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తామన్నారని అవి అమలు చేస్తున్నారని ప్రశ్నించారు. ఉచిత బస్సు ప్రయాణం అన్నారు ఇంతవరకు అమలు చేయలేదని హామీలు తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని ఆంధ్రప్రదేశ్లో బీసీ కులాలు 45 శాతం ఉండారని పక్క రాష్ట్రాలలో 42 నుంచి 45% రిజర్వేషన్లు ఇస్తుంటే మన రాష్ట్రంలో 34 శాతం అమలు చేస్తున్నారని ఇది ఎంతవరకు సమంజసమని, అలాగే నిత్యవసర సరుకుల ధరలు తగ్గించాలని, అలాగే బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారని వారికి ఎలాంటి ఆర్థిక సహాయం చేయడం లేదని వడ్డెర్లకు కానీ రజక కులస్తులకు కానీ ఒక ఎమ్మెల్యే టికెట్ ఇవ్వలేదని బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో తప్ప ఇతర ప్రభుత్వాలలో అన్యాయం జరుగుతుందని సాంబశివుడు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ ఎన్ సి బజారన్న ,మైనార్టీ డిపార్ట్మెంట్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీచేసే రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించండి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్

అనంతపురం(విజయ సారథి):విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీచేసే రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం గార్లదిన్నెలో మండల కేంద్రంలోని ఏపీ మోడల్ స్కూల్ లో నిర్వహించనున్న కంటి అద్దాల పంపిణీ రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న తో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా



జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈనెల 14వ తేదీన విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీచేసే రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని అనంతపురం జిల్లాలోని గార్లదిన్నె మండల కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖమాత్యులు సత్య కుమార్ యాదవ్ పాల్గొంటారన్నారు ఈ కార్యక్రమానికి సంబంధించి నోడల్ అధికారిగా అసిస్టెంట్ కలెక్టర్ వ్యవహరిస్తారూ. స్టేజి ఏర్పాటుకు సంబంధించి ఆర్ అండ్ బి ఎస్ ఈ తో కలిసి సమన్వయం చేసుకోవాలని డిఎంహెచ్ఓ కు సూచించారు. ఈ కార్యక్రమం ప్రోటోకాల్ సంబంధించి గార్లదిన్నె తహసిల్దార్ ,నీటి వసతి,పారిశుద్ధ్య ఏర్పాట్లను స్థానిక ఎంపీడీవో లు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పనులపై అశాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సునీల్ కుమార్ నాయక్ ను పంపిస్తున్నట్లు పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ తెలిపారన్నారు. వారితో సమన్వయం చేసుకొని మినిట్ టు మినిట్ ప్రోగ్రాంను తయారు చేయాల్సిందిగా సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే కార్యక్రమం నిర్వహణ ప్రాంతంలో స్క్రీనింగ్ స్టాల్ ను కూడా ఏర్పాటు చేయాల్సిందిగా డాక్టర్ సైదన్నను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సమయం తక్కువగా ఉన్న యుద్ధ ప్రాతిపదికన పనులను వెంటనే చక్కగా చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ డాక్టర్ ఈ బి దేవి,డిఈఓ ప్రసాద్ బాబు, ఎంఈఓ చంద్రనాయక్,స్థానిక ఎంపీడీవో యోగానంద రెడ్డి, తహసిల్దార్ ఈరమ్మ, మెడికల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయప్రాంగణములోని వీరభద్రస్వామికి విశేష పూజలు

శ్రీశైలం(విజయ సారథి):లోకకల్యాణం కోసం దేవస్థానం బుధవారం సాయంకాలం ఆలయ ప్రాంగణం లోని వీరభద్రస్వామివారికి (జ్వాలావీరభద్రస్వామివారికి) విశేషపూజలను నిర్వహిస్తోంది.ఆలయప్రాంగణంలో మల్లికార్జునస్వామివారి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు.శిల్పశాస్త్ర పరిభాషలో ఈ స్వామికి అఘోరవీరభద్రమూర్తి అని పేరు కూడా ఉంది. స్వామివారికి ప్రక్కనే దక్షప్రజాపతి కనిపిస్తాడు. ఈ స్వామిని పరివార ఆలయాలలో భాగంగా ప్రతినిత్యం పూజించడం జరుగుతోంది.కాగా ప్రతి బుధవారం ప్రదోషకాలంలో విశేషఅభిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది.ఈ పూజవలన లోకశాంతి, దుర్భిక్షనివారణ, భక్తుల అనుకున్న కోరికలు నెరవేరుతాయి. ముఖ్యంగా క్షేత్ర అభివృద్ధి జరుగుతుంది.కాగా ఈ పూజలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజను నిర్వహించబడుతుంది.తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ, పలురకాల ఫలోదకాలతోనూ, గంధోదకం, భస్మోదకం, పుష్పోదకం, బిల్వోదకం, హరిద్రోదకంతోనూ మరియు మల్లికా గుండంలోని శుద్ధజలంతో విశేష అభిషేకం నిర్వహించడం జరుగుతుంది.ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడుతుంది.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com